# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 257 సోమవారం 1 ఏప్రిల్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే టార్గెట్‌గా..



## కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, కావ్య
## కడియం కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చే అవకాశం

- పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్నా.. తన వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే ఉన్నారు
- ఇప్పుడేమో అధికారం లేక ప్రతిపక్షంలో ఉన్నాం
- పదేళ్ల బీఆర్ఎస్ ప్రస్థానంలో తాను ఒక్క తప్పు కూడా చేయలేదు
- ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు
- కడియం శ్రీహరి

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్‌లో చేరారు. వారికి దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు కుమార్తె కావ్యతో కలిసి కడియం శ్రీహరి ఆదివారం ఉదయం సీఎం రేవంత్ నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎం రేవంత్ రెడ్డి, దీపాదాస్ మున్షీలతో కొద్ది సేపు మాట్లాడిన తర్వాత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత కే. కేశవరావు, ఆయన కుమార్తె హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యే ఫిరాయింపులు మొదలయ్యాయి. పలువురు నేతలు కాంగ్రెస్ బీఆర్ఎస్ గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో వరసగా కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరటం ప్రతిపక్ష బీఆర్ఎస్‌లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో భారి విజయం సొంతం చేసుకున్న కాంగెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లోనూ అధిక సీట్ల గెలుపే టార్గెట్‌గా పావులు కదుపుతోంది. కాగా తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న తన కూతురిని ఓడిపోయే పార్టీ తరఫున పోటీ చేయించదలచుకోలేదని స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ మారే విషయంపై ఆలోచిస్తున్నది అందుకేనన్నారు. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పిలుపు వచ్చిందని, ఏఐసీసీ ప్రతినిధులు తన నివాసానికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. అయితే నియోజకవర్గ నేతలు, కార్యకర్తలను అడిగిన తర్వాతే తన నిర్ణయం చెబుతానని -మిగతా3లో



## లిక్కర్ స్కాం కేసులో ఈడీ దూకుడు

- సీఎం కేజ్రీవాల్ ఐఫోన్ చుట్టూ దర్యాప్తు
- మద్యం పాలసీ కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాల్ని సేకరించేందుకు సిద్ధమైన ఈడీ
- విచారణ నిమిత్తం సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత ల్యాప్‌ట్యాప్, డెస్క్‌ట్యాప్‌లను స్వాధీనం
- మరో నాలుగు ఫోన్‌లను జప్తు.. ఆ సమయంలో ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నాయి.

# హామీలు నెరవేర్చేదాకా వెంటపడతాం

- ఎక్కడ పవర్ ఉన్నా కొనుగోలు చేశాం..
- ప్రభుత్వం పట్టించుకుంటే యాదాద్రిలో కరెంటు వచ్చేది
- నాలుగు నెలల తర్వాత నా గొంతు విప్పుతున్నా..
- పెట్టుబడిపెట్టి నష్టపోయామని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు
- మళ్లీ బిందెలెందుకు ప్రత్యక్షమవుతున్నయ్..? నీటిమోతలెందుకు ?
- ఇప్పుడు కరెంటు ఉంటే వార్త అనేకాడికి వచ్చింది..
- రాష్ట్రానికి ఏం చెదలు పట్టింది?
- కేవలం 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరు : కేసీఆర్



సూర్యాపేట

కేవలం వంద రోజుల్లోనే తెలంగాణ అస్తవ్యస్తంగా తయారైందని, ఈ వంద రోజుల్లో రెండు వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆదివారం నిర్వహించిన పొలం బాటలో భాగంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అనంతరం సూర్యాపేటలో కేసీఆర్ విలేకరులతో మాట్లాడారు. పెట్టుబడిపెట్టి నష్టపోయామని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారన్నారు. తమకున్న సమాచారం ప్రకారం రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని చెప్పారు. ఇది వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువన్నారు. మూడు నెలల్లోనే ఈ పరిస్థితంటే రాబోయే రోజుల్లో ఏం జరగనుందనే భయం ప్రజల్లో ఏర్పడిందన్నారు. 'చీఫ్ మినిస్టర్ వేర్ ఆర్ యూ స్లీపింగ్' అని ప్రశ్నించారు. డిసెంబర్ 9న చేస్తానన్న రైతు రుణమాఫీ ఏమైందో చెప్పాలన్నారు. డిసెంబర్ 9 వెళ్లి ఎన్నిరోజులైందని నిలదీశారు. ప్రభుత్వాన్ని తరిమి తరిమి -మిగతా3లో



# సన్‌డే

- తెలంగాణలో భానుడి భగభగలు..
- మూడు డిగ్రీలు పెరగనున్న ఉష్ణోగ్రతలు..!
- భానుడు ప్రతాపంతో బెంబేలెత్తిపోతున్న జనం
- రాత్రి ఉష్ణోగ్రతలు సైతం పెరిగే అవకాశాలు
- అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం

హైదరాబాద్:

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. ఎండలతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని -మిగతా3లో



# నెక్స్ట్ ఎవరు?

- తాజాగా ఈ కేసులో అడిషనల్ ఎస్పీలు సస్పెన్షన్..
- కేవలం రాజకీయ నాయకులవే కాకుండా వ్యాపారులు, సినిమా హీరోయిన్ల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం
- రాధా కిషన్ రావు విచారణ తర్వాతా మరో ఇద్దరి అరెస్ట్ చేసే అవకాశం
- కేసులో కీలక సూత్రధారి అయిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి వస్తున్నట్లు సమాచారం
- ప్రభాకర్ రావును విచారిస్తే సంచలన విషయాలు బయటపడే అవకాశం

హైదరాబాద్:

ఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. కేవలం రాజకీయ నాయకులవే కాకుండా వ్యాపారులు, సినిమా హీరోయిన్ల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఈ కేసును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలు అరెస్టులు కూడా జరిగాయి. తాజాగా ఈ కేసులో అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావును పోలీస్ శాఖ సస్పెండ్ చేసింది. వీరిద్దరు 48 గంటలు పోలీసుల అదుపులో ఉండడంతో వారిని సస్పెండ్ చేస్తున్నట్లు డీజీపీ రవి గుప్త ఉత్తర్వులు ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తిరుపతన్న, భుజంగరావుకు పోలీస్ కస్టడీలో ఉన్నారు. శనివారం కూడా భుజంగరావు, తిరుపతన్నను పోలీసులు విచారించారు. శుక్రవారం అరెస్టయిన మాజీ డీసీపీ రాధా కిషన్ రావును కూడా కస్టడీకి ఇవ్వాలని -మిగతా3లో

# అడ్వాణీకి భారత రత్న..
## ఇంటికి వెళ్లి అందించిన రాష్ట్రపతి

- ప్రధాని మోదీ సహా మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరు
- శనివారం రాష్ట్రపతి భవన్ లో అవార్డుల ప్రధానోత్సవం
- అరోగ్యం సహకరించక హాజరుకాలేక పోయిన ఆడ్వాణి



# లిక్కర్ స్కాం కేసులో ఈడీ దూకుడు

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. మద్యం పాలసీ కేసుకు సంబంధించి మరిన్ని ఆధారాల్ని సేకరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సీఎం కేజ్రీవాల్ ఉపయోగించిన ఐఫోన్‌ను పరిశీలించనుంది. ఇందుకోసం ఐఫోన్ లాక్‌ను ఓపెన్ చేయించుందుకు ఈడీ అధికారులు ఐఫోన్ తయారీ సంస్థ యాపిల్ కంపెనీని ఆశ్రయించనున్నారు. పలు నివేదికల ప్రకారం.. లిక్కర్ కేసు విచారణ నిమిత్తం ఈడీ అధికారులు సీఎం కేజ్రీవాల్ వ్యక్తిగత ల్యాప్‌ట్యాప్, డెస్క్‌ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. వాటితో పాటు మరో నాలుగు ఫోన్‌లను జప్తు చేశారు. ఆ సమయంలో ఫోన్‌లు స్విచ్ఛాప్ చేసి ఉన్నాయి. అయితే విచారణ సమయంలో ఆ ఫోన్‌ల పాస్‌వర్డ్‌లను చెప్పేందుకు కేజ్రీవాల్ ఒప్పుకోలేదు. దీంతో ఈడీ అధికారులు కేజ్రీవాల్ ఫోన్ లాక్‌లను ఓపెన్ చేయించేందుకు యాపిల్ సంస్థను సంప్రదించనున్నట్లు సమాచారం.



### విచారణకు సహకరించని కేజ్రీవాల్

గత గురువారం కేజ్రీవాల్ కస్టడీని పొడిగించాలని ఈడీ ఢిల్లీ రూస్ అవెన్యూ కోర్టును కోరింది. తమ రిమాండ్‌లో ఉన్న కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదని కోర్టుకు తెలిపింది. 'కేజ్రీవాల్ నుండి రికవరీ చేసిన మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్‌ను వెల్లడించలేదు. అతను సహకరించకపోతే, మేం ఆ ఫోన్‌లను (సాంకేతికంగా) తెరవాల్సి ఉంటుంది. మేం అడిగిన ప్రశ్నలకు నేరుగా సమాధానం ఇవ్వడం లేదు. కాబట్టి, కేజ్రీవాల్ రిమాండ్ పొడిగించాలని కోర్టును కోరింది. దీంతో కోర్టు ఏప్రిల్ 1వరకు పొడిగించింది. రేపటితో కేజ్రీవాల్ ఈడీ రిమాండ్ ముగియనుంది.

### కేజ్రీవాల్ ఐఫోన్ చుట్టూ దర్యాప్తు

ఈలోపే కేజ్రీవాల్ మద్యం పాలసీ కేసుకు సంబంధించి ఆధారాల్ని సేకరించేందుకు ఈడీ సిద్ధమైంది. కేజ్రీవాల్ ఐఫోన్ పాస్‌వర్డ్‌లను ఓపెన్ చేసి ఆధారాల్ని సేకరించేందుకు యాపిల్ సంస్థను ఆశ్రయించింది. ఫోన్‌లో ఆప్ 'ఎన్నికల వ్యూహం' ఎన్నికలకు ముందు పొత్తుల వివరాలను ఈడీ గోప్యంగా ఉంచనుంది.

# అద్వాణీకి భారత రత్న.. ఇంటికి వెళ్లి అందించిన రాష్ట్రపతి.

బీజేపీ కురువృద్ధుడు లాల్ కృష్ణ ఆద్వాణీకి దేశ అత్యున్నత పురస్కారం 'భారత రత్న' అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు. ఆదివారం ఆద్వాణీ నివాసానికి వెళ్లి అక్కడే ఈ పురస్కారం అందించారు. శనివారం రాష్ట్రపతి భవన్ లో భారత రత్న అవార్డుల ప్రధానోత్సవం జరిగిన విషయం తెలిసిందే. మరణానంతరం పీవీకి ప్రకటించిన భారత రత్న అవార్డును ఆయన కుమారుడు పీవీ ప్రభాకర్‌రావు అందుకున్నారు. అలాగే మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎం.ఎస్.స్వామినాథన్, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్‌లకు ప్రకటించిన అవార్డులను వారి కుటుంబ సభ్యులు స్వీకరించారు. చరణ్‌సింగ్ మనవడు జయంత్ చౌధరి, స్వామినాథన్ కుమార్తె నిత్యారావు, కర్పూరీ ఠాకుర్ కుమారుడు రామ్‌నాథ్ ఠాకుర్‌లు పురస్కారాలు అందుకున్నారు. అనారోగ్య సమస్యల కారణంగా ఈ కార్యక్రమానికి ఆద్వాణీ హాజరుకాలేకపోయారు. దీంతో ఆదివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా ఆద్వాణీ నివాసానికి వెళ్లారు. భారత రత్న అవార్డును ఆద్వాణీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. కాగా, అవిభక్త భారతదేశంలోని కరాచీలో జన్మించిన ఆద్వాణీ పద్నాలుగేళ్ల వయసులో ఆర్ఎస్ఎస్ లో చేరారు. హైదరాబాద్ (ప్రస్తుతం పాక్ లో ఉన్న సిటీ) లో న్యాయ విద్య పూర్తిచేశారు. దేశ విభజన తర్వాత ముంబైలో స్థిరపడ్డారు. 1970లో తొలిసారి రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్ లో అడుగుపెట్టారు. 1977లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, అదే ఏడాది కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిం చారు. 1980లో జనతా పార్టీ తరఫున రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. బీజేపీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన ఆద్వాణీ.. అయోధ్య రథయాత్రతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. రామజన్మభూమి ఉద్యమానికి ఈ యాత్ర ప్రాణం పోసిందని రాజకీయ వర్గాల ఉవాచ. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేసిన ఆద్వాణీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అనారోగ్య సమస్యలతో ప్రస్తుతం ఇంటికే పరిమితమయ్యారు.



# మోదీది 'మ్యాచ్ ఫిక్సింగ్ '.. రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీ చేస్తున్న 400 లోక్‌సభ సీట్ల గెలుపు నినాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అరవింద్ కేజ్రీవాల్ ఈడీ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ రాంలీలా మైదానంలో ఇండియా కూటమి లోక్‌తంత్ర బచావో (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి) పేరుతో చేపట్టిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈవీఎంలు, మ్యాచ్ ఫిక్సింగ్, సోషల్ మీడియా, మీడియాపకై ఒత్తిడి పెంచటల చేయకుండా బీజేపీ కనీసం 400 సీట్లు గెలవలేదని అన్నారు. అలా చేయకుండా ఉంటే బీజేపీ కనీసం 180 సీట్లు కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు.

'ఐపీల్ మ్యాచ్‌ల్లో అంపైర్లపై ఒత్తిడి పెంచి, ప్లేయర్లను కొనుగోలు చేసి.. కెప్టెన్లు మ్యాచ్ గెలుస్తారు. దీన్ని క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటారు. రాజకీయాల్లోకూడా అలాగే.. లోక్ సభ ఎన్నికల్లో ముందు మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతుంది. అంపైర్లు ప్రధాని మోదీని ఎంచుకుంటారు. ఇద్దరు ప్లేయర్లను మా టీం నుంచి అరెస్ట్ చేస్తారు. పేదల నుంచి రాజ్యాంగాన్ని లాక్కోవడానికి ప్రధాని మోదీ, కొంతమంది ధనవంతులు కుట్రతో మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తున్నారు' అని రాహుల్ గాంధీ సెటైర్లు చేశారు. 'ఇవి సాధారణ ఎన్నికలు కావు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే ఎన్నికలు. భారీ మద్దతు ఓట్లు వేయకపోతే... వాళ్లు(బీజేపీ) మ్యాచ్ ఫిక్సింగ్ చేసి మరీ గెలుస్తారు. అప్పుడు రాజ్యాంగాన్ని నాశనం చేస్తారు. రాజ్యాంగం అనేది ప్రజల గొంతుక. ఏదోరోజు ఆ రాజ్యాంగం కనుమరుగు చేస్తారు. అప్పుడు దేశం కూడా నాశనం అవుతుంది' అని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే, కాంగ్రెస్‌నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, శివసేన ఎంపీ సంజయ్ రౌత్, ఎన్సీపీ( శరద్ చంద్ర పవార్) అధినేత శరద్ పవార్, జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ పాల్గొన్నారు.

### ప్రధాని మోదీ అవి గుర్తు చేసుకోవాలి: ప్రియాంక గాంధీ

ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో జరిగిన మహా ర్యాలీలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'అధికారం శాశ్వతం కాదు, అహం ఒక్కరోజు నశించిపోతుంది' అన్న శ్రీరాముడి సందేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తు చేసుకోవాలని అన్నారు. "అధికారంలో ఉన్నవారు తమను తాము రామభక్తులుగా




అనుకుంటున్నారు. వారు ఒక భ్రమలో ఉన్నారని నేను నమ్ముతున్నాను" అని వ్యాఖ్యానించారు. పురాతన ఇతిహాసం 'రామాయణం'లోని సందేశాన్ని ప్రియాంక గాంధీ గుర్తు చేశారు. రాముడు సత్యం కోసం పోరాడుతున్నప్పుడు, అతనికి వనరులు లేవు, రథం కూడా లేదు. రావణునికి రథం, వనరులు, సైన్యం అన్నీ ఉన్నాయి. కానీ రాముడు రావణుని ఓడించాడు అని అన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ కనుమరుగవుతుంది, కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

### ఆ రెండు పార్టీలు విషం లాంటివి: ఖర్గే కీలక వ్యాఖ్యలు

దేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన ఇండియా కూటమి బహిరంగసభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పార్టీలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో బీజేపీ నియంత పాలన సాగిస్తోంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రెండూ విషం లాంటివి. ఆ విషాన్ని రుచి చూస్తే.. ప్రాణాలు కోల్పోవడం ఖాయమని అన్నారు. బీజేపీ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయకూడదనే ఉద్దేశ్యంతో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. మీకు ప్రజాస్వామ్య పాలన కావాలా? నియంతృత్వ పాలన కావాలా.. మీరే తేల్చుకోవాలి. నియంతృత్వానికి మద్దతిచ్చే బీజేపీ పార్టీని దేశం నుంచి తరిమి కొట్టాలి అని ఖర్గే అన్నారు. సభలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కోరుకునే వారు చేతులెత్తండి.. అనగానే అంతా చేతులెత్తారు.

### ఒక పార్టీ ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదం:ఉద్ధవ్

బీజేపీ నేతలను "దోపిడీదారులు"గా మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే అభివర్ణించారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఒక పార్టీ ఒకే వ్యక్తి ప్రభుత్వం దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. 'ఇండియా' కూటమి నేతలతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం కోసం తామిక్కడ సభ ఏర్పాటు చేయలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఇక్కడ సమావేశమయ్యామని చెప్పారు. ఎవరినైతే బీజేపీ ఒకప్పుడు అవినీతిపరులని చెప్పిందో వారినే ఇప్పుడు ఆ పార్టీ అక్కున చేర్చుకుంటోందని తప్పుపట్టారు.

"అవినీతిపరులగా బీజేపీ గతంలో ఆరోపించిన వారినే ఇప్పుడు వాషింగ్ మిషన్‌లో శుభ్రం చేసి క్లీన్ చిట్ ఇస్తోంది. బీజేపీలో చేరమంటూ వారిని ఆహ్వానిస్తోంది. అవినీతిపరులతో నిండిపోయిన ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఎలా నడుపుతుంది?" అని థాకరే ప్రశ్నించారు. ఇప్పుడు వాళ్లు (బీజేపీ) 400 సీట్లకు పైగా గెలుస్తామంటూ కలలు కంటున్నారని, ఒక పార్టీ, ఒకే వ్యక్తి ప్రభుత్వాన్ని సాగనంపడానికి ఇదే తగిన తరుణమని ఆయన అన్నారు.

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ కేజ్రీవాల్ అరెస్టు, ఇతర అంశాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు ఈ మహాసభలో సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్, అరవింద్ కేజ్రీవాల్ భార్య సునితా కేజ్రీవాల్, జారా?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ తదితరులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

### ఐదు డిమాండ్లు ఇవే...

ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ సమానంగా చూడాలి బలవంతంగా ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ , ఐటీ అరెస్టులు, దాడులు ఆపేయాలి వెంటనే సీఎం అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ను విడిచిపట్టాలి0 ప్రతిపక్షాల ఆర్థిం వనరులను దెబ్బతీయటం ఆపేయాలి బీజేపీ పొందిన ఎలక్టోరల్ బాండ్ల విషయంలో సిట్ ఏర్పాటు చేసి వెంటనే దర్యాప్తు జరపాలి

### ప్రతిపక్ష కూటమి మెగా ర్యాలీ:

బీజేపీ 400 సీట్లు గెలుపు నినాదం సెటైర్లు ఈవీఎంలు లేకుండా, మ్యాచ్ ఫిక్సింగ్, సోషల్ మీడియా, మీడియాపకై ఒత్తిడి పెంచకుండా బీజేపీ కనీసం 180 సీట్లు కూడా గెలవలేదు. ఆర్జేడీ నేత, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ కామెంట్లు ఈడీ, సీబీఐ అండ్ ఐటీ బీజేపీకి చెందిన విభాగాలు. లాలూ ప్రసాద్ యావద్‌ను చాలా సార్లు వేధించాయి. మాపై వ్యతిరేకంగా కేసులు పెట్టారు. మా కుటుంబంలోని అందరిపై కేసులు మోపారు ఆర్జేడీ నేతలపై తరచూ సోదాలు జరుగుతున్నాయి ఈడీ, ఐడీ సోదాలు జరుగుతునే ఉన్నాయి. మేము ఎప్పుడూ భయపడలేదు.. పోరాడుతూనే ఉన్నాం.

## ఇండియా' ర్యాలీలో టీఎంసీ ఎంపీ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ:** తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటికీ ఇండియా కూటమిలో భాగస్వామిగానే ఉందని ఆ పార్టీ ఎంపీ డెరిక్ ఒబ్రెయిన్ ప్రకటించారు. లిక్కర్ కేసులో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్‌కు మద్దతుగా ఆదివారం(మార్చ్ 31) ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన ర్యాలీలో ఒబ్రెయిన్ పాల్గొని మాట్లాడారు.'ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్(ఏఐటీసీ) ఇండియా కూటమిలో భాగస్వామిగానే ఉంది. ఇది బీజేపీకి ప్రజాస్వామ్యానికి మద్దతుగా జరుగుతున్న పోరాటం'అని ఆయన స్పష్టం చేశారు. మరోపక్క ర్యాలీలో ఒబ్రెయిన్ ప్రసంగించిన వీడియోను కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ట్విటర్ హ్యాండిల్‌లో పోస్టు చేయడం విశేషం. కాగా, కాంగ్రెస్‌తో పొత్తు చర్చలు కొలిక్కిరాకపోవడంతో వెస్ట్‌బెంగాల్‌లో సొంతగా పోటీ చేస్తున్నట్లు టీఎంసీ మార్చ్ నెల మొదట్లో ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ ముఖ్య నేత, ఆ పార్టీ లోక్‌సభ పక్ష నేత అధిర్ రంజన్ చౌదరి పై క్రికెటర్ యూసఫ్ పటాన్‌ను రంగంలోకి దింపింది. ఏక పక్షంగా అభ్యర్థుల జాబితా ప్రకటించడంపై అధిర్ రంజన్ తీవ్ర విమర్శలు చేశారు. మమతాబెనర్జీని ఇక ముందు ఏ రాజకీయ పార్టీ, రాజకీయ నాయకుడు నమ్మడని మండిపడ్డారు. తమ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రధాని కార్యాలయానికి కూడా టీఎంసీ పంపిందని, తాము ఇండియా కూటమిలో లేము అని చెప్పేందుకే ప్రధానికి కూడా అభ్యర్థుల జాబితా పంపారని తీవ్ర విమర్శలు చేశారు. అయితే తాజాగా కాంగ్రెస్, టీఎంసీలు ఒక పార్టీపై మరొకటి సాఫ్ట్ కార్నర్ చూపిస్తుండటం చర్చనీయాంశమైంది.

## 'ఉబర్' రైడ్ బిల్లు కోట్లలో..! షాక్ అయిన కస్టమర్




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ సమీపంలోని నోయిడాలో దీపక్ తెంగురియా అనే వ్యక్తి రొటీన్‌గా తాను వెళ్లే రూట్‌లో ఉబర్ ఆటో రైడ్ బుక్ చేశాడు. రైడ్ తక్కువ దూరమే అయినందున రూ.62 బిల్లు చూపించింది. మామూలే కదా అని ఆటో ఎక్కి డెస్టినేషన్‌లో దిగి బిల్లు పే చేద్దామనుకునే సరికి దీపక్ అవాక్కయ్యాడు. ఏకంగా రూ.7.66 కోట్లు పే చేయాలని బిల్లు చూపించింది. దీంతో ఆశ్చర్యపోవడం దీపక్ వంతైంది. దీపక్‌కు ఇంత భారీ బిల్లు రావడానికి సంబంధించిన వీడియోను ఆయన స్నేహితుడు ఆశిష్ ఎక్స్(ట్విటర్)లో షేర్ చేశాడు. దీనిపై వీడియోలో స్నేహితులిద్దరి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. చంద్రయాన్‌కు రైడ్ బుక్ చేసుకున్నా ఇంత బిల్లు రాదని ఇద్దరు స్నేహితులు జోకులు వేసుకున్నారు. అయితే అతి తక్కువ దూరం ఆటో రైడ్‌కు కోట్లలో బిల్లు రావడంపై ఉబర్ స్పందించింది. 'భారీ బిల్లు ఇచ్చి ఇబ్బంది పెట్టినందుకు క్షమాపణలు. మాకు కొంత సమయమిస్తే దీనిపై అప్‌డేట్ ఇస్తాం'అని ఉబర్ సందేశం పంపింది.

## 400 సరే.. 200 సీట్లలో గెలవమనండి'.. బీజేపీకి దీదీ సవాల్

ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో 400 పై చీలూకు స్థానాల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీకి పశ్చిమ బెంగాల్ సీఎం, తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సవాల్ విసిరారు. కనీసం 200 లోక్‌సభ స్థానాల్లో గెలిచి చూపించాలని ఛాలెంజ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తల గాయం నుంచి కోలుకున్న మమతా బెనర్జీ అనంతరం తొలిసారి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వివాదాస్పద మహిళా నేత, పశ్చిమ బెంగాల్ కృష్ణానగర్ లోక్‌సభ టీఎంసీ అభ్యర్థి మహువా మొయిత్రా తరుపున ప్రచారం చేశారు. ఈ ఎన్నికల ర్యాలీలో 'బీజేపీ 400కి పైగా లోక్‌సభ స్థానాల్లో గెలుస్తామని అంటోంది. ముందుగా 200 సీట్ల బెంచ్‌మార్క్‌ను దాటాలని నేను బీజేపీకి సవాలు చేస్తున్నాను. 2021 పశ్చిమ బెంగాల్ 294 అసెంబ్లీ స్థానాలకు గాను 200పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ ప్రగల్భాలు పలికింది. కానీ 77 సీట్లతో సరిపెట్టుకుందని' ఎద్దేవా చేశారు.

### సీఏఏని అనుమతించబోం

'పౌరసత్వ సవరణ చట్టాన్ని(సీఏఏ) చట్టబద్ధమైన పౌరులను విదేశీయులుగా మార్చేందుకు ఒక ఉచ్చు. అందుకే రాష్ట్రంలో మేం సీఏఏని అనుమతించబోం. సీఏఏ కోసం దరఖాస్తు చేయడం వల్ల దరఖాస్తుదారు విదేశీయులుగా మారతారని, కాబట్టి దరఖాస్తు చేసుకోవద్దని ప్రజల్నిహెచ్చరించారు.

## దేశ ఆర్థికమంత్రికి అప్పులు.. మరి ఆస్తులెంతో తెలుసా?



కేంద్ర ఆర్థిక మంత్రి 'నిర్మలా సీతారామన్' రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి కావలసినంత డబ్బు తన దగ్గర లేదని ఇప్పటికే పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయనని, ప్రచారంలో మాత్రం పాల్గొంటానని స్పష్టం చేశారు. ఒక ఆర్థిక మంత్రి దగ్గర డబ్బు లేదు అన్న మాటలు కొందరికి ఆశ్చర్యాన్ని కలిగించినప్పటికీ.. అది నిజమే అని తాజాగా వెల్లడైన కొన్ని విషయాల ద్వారా తెలుస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రికి కొంతవరకు ఆస్తులు ఉన్నప్పటికీ.. అప్పులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. 2022లో రాజ్యసభ సభ్యురాలిగా నామినేషన్ వేసిన సమయంలో ఆమె దాఖలు చేసిన అఫిడవిట్లలో ఆమె ఆస్తులు, అప్పులకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. దీని ప్రకారం ఈమె మొత్తం ఆస్తుల విలువ రూ. 2.53 కోట్లుగా ఉంది. నిర్మలా సీతారామన్‌కు ఉన్న మొత్తం ఆస్తిలో రూ. 1.87 కోట్ల స్థిరాస్థులు, రూ.65.55 లక్షల విలువైన చరాస్తులు ఉన్నట్లు సమాచారం. అప్పు రూ.26.91 లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. 2016లో సీతారామన్ ఆస్తి విలువ రూ. 99.36 లక్షలు కాగా, 2022 నాటికి రూ. 1.7 కోట్లకు పెరిగింది. 2024 నాటికి ఈ ఆస్తి విలువ కొంత వరకు పెరిగి ఉండవచ్చు. 2016, 2022 డిక్లరేషన్‌ల ప్రకారం నిర్మలా సీతారామన్‌కు ఒక 'బజాజ్ చేతక్' స్కూటర్ ఉన్నట్లు సమాచారం. 2016లో రూ.7.87 లక్షల విలువైన 315 గ్రాముల బంగారం ఉన్నట్లు పేర్కొన్నారు. 2022 నాటికి బంగారం పరిమాణం పెరగలేదు, కానీ పెరిగిన ధరల కారణంగా ఆ బంగారం విలువ దాదాపు రెండింతలు పెరిగి రూ.14.49 లక్షలకు చేరుకుంది. ఇప్పటి ధరల ప్రకారం బంగారం విలువ రూ. 19.4 లక్షల నుంచి రూ. 21.18 లక్షల వరకు ఉంటుంది.

# హామీలు నెరవేర్చేదాకా వెంటపడతాం

-మొదటి పేజి తరువాయి

కొడతామని హెచ్చరించారు. 'రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ అసమర్థత, తెలివితక్కువతనమే ఈ పరిస్థితికి కారణం. రైతులు నష్టపోతే ప్రస్తుత ప్రభుత్వంలో పట్టించుకునేవాడు దిక్కులేదు. ఎండిపోయిన పంటలపై నివేదిక తెప్పించుకుని వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. ఇచ్చే వరకు బీఆర్ఎస్ ఊరుకోదు. వెంట పడతాం. మెడలు వంచుతాం. ఒకరిద్దరని గుంజుకుని చిల్లర రాజకీయాలు చేయడం కాదు. ఎండిన పంటలకుగాను రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. మూడు నెలలు ఓపిక పట్టి నాలుగో నెలలో మాట్లాడుతున్నాం. వాగ్దానాలు నెరవేర్చేదాకా వదిలిపెట్టేది లేదు. రైతులకు రూ.500 బోనస్, రుణమాఫీ ఇతర హామీలపై దీక్షలు, ధర్నాలు చేస్తాం. నీళ్లిస్తామంటే నమ్మి పంటలు వేశామని రైతులు పొలంబాటలో నాతో చెప్పారు.రైతు బాగుండాలన్న ఉద్దేశంతో మా హయాంలో నీరు,24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా, పెట్టుబడి సాయం చేశాం. కొనుగోలు కేంద్రాలు, రైతు బీమా అమలు చేశాం. 2014లో 30–40 లక్షల టన్నుల ధాన్యం కూడా పండకపోయేది. కానీ ఆ తర్వాత మూడు కోట్ల టన్నుల ఉత్పత్తి సాధించాం. త తక్కువ కాలంలో రైతులు బాధపడతారు అనుకోలేదు.జనగామ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించాం.

కన్నీరు మున్నీరుగా రైతులు విలపించారు.నీళ్ళు ఇస్తామని ముందు చెప్పారు, కానీ ఇప్పుడు ఓట్లు వేయించుకొని నీళ్ళు ఇవ్వలేదు.ముందే తెలిస్తే ఓట్లు వెయ్యకపోయే వాళ్లమంటున్నారు. రైతులకు కావాల్సింది నీళ్ళు,పెట్టుబడి సాయం, 24 గంటల కరెంట్, పంట కొనుగోలు చేయటం. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ వచ్చిన తెలంగాణలో మళ్లీ రైతు ఆత్మహత్యలు పెరిగాయి. రాజకీయనాయకులు రాష్ట్రం మేలు కాంక్షించాలి. రాజకీయాలన్నప్పుడు గెలుపు ఓటములు సహజం. స్వల్ప కాలంలో ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది. రైతులు ఆత్మహత్య చేసుకునే దుస్థితి వస్తుందని కలలో కూడా అనుకోలేదు.

హైదరాబాద్‌లో నీటి కటకట ప్రారంభం అయ్యింది. నీటి ట్యాంకర్‌లు కొనుక్కునే దుస్థితి హైదరాబాద్ ప్రజలకు వచ్చింది. మా హయాంలో తెలంగాణలో బిందె పట్టుకున్న ఆడబిడ్డ కనిపించలేదు. ఇప్పుడు నీళ్ల ట్యాంకర్లు ఎందుకు కనిపిస్తున్నాయి. మళ్లీ స్టెబిలైజర్లు, ఇన్వర్టర్లు, కన్వర్టర్లు కొనుక్కునే పరిస్థితి వచ్చింది. న్యూయార్క్, లండన్ లో కరెంట్ పోతుంది కానీ తెలంగాణ లో పోదు అనే స్థాయికి తెచ్చా' అని కేసీఆర్ చెప్పారు. ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ మాట్లాడుతుండగా కరెంటు పోయింది. దీనికి స్పందించిన కేసీఆర్ కరెంటు ఇట్లా వస్తూ పోతుందన్నారు.

### కరెంటు కోతలకు తెలివితక్కువ కాంగ్రెస్ అసమర్థతే కారణం : కేసీఆర్

రాష్ట్రంలో కరెంటు స్విచ్ఛాఫ్ చేసినట్లుగా ఎందుకు మాయమైంది బీఆర్ఎస్ అధినేత్ కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. ఈ పరిస్థితికి అసమర్థ, అవివేక, తెలివితక్కువ కాంగ్రెస్ పార్టీ అసమర్థత తప్ప మరేం కారణం కాదు' అన్నారు. జనగామ, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో ఆయన ఆదివారం ఎండిపోయిన పంటలను పరిశీలించారు. అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మీ అందరికి సమాచారం కోసం చెబుతున్నా. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఐటీరంగంలో పెట్టుబడులు వచ్చిన తర్వాత.. హైదరాబాద్‌ను పవర్ ఐలాండ్ సిటీగా మార్చాం. ఎలాంటి



పరిస్థితిని తీసుకువచ్చామంటే.. ఐటీ కంపెనీలు, ఇంటర్నేషన్ దిగ్గజాలు సైతం న్యూయార్క్, లండన్‌లో పవర్ పోతుంది కానీ.. హైదరాబాద్‌లో పోదు అనే స్థితికి తీసుకువచ్చాం. స్టోరీలాగా చెప్పడం లేదు' అన్నారు.

### ఎక్కడ పవర్ ఉన్నా కొనుగోలు చేశాం..

'బీఆర్ఎస్ వచ్చిన కొత్తలో ఈ రాష్ట్రంలో నేషనల్ గ్రిడ్‌కు మన రాష్ట్రం అనుసంధానం లేకుండే. వార్ధా–డిచ్‌పల్లి, వరంగల్–వరోరా, అంగుల్–పలాస, పీజీసీఐఎల్ వెంటపడి రాత్రింబళ్లు కష్టపడి మూడులైన్లు కలిపించాం. దాంతో తెలంగాణ, ఏపీ నేషనల్ పవర్‌గ్రిడ్‌కు అనుసంధానమయ్యాం. మనకు ఏదైనా సందర్భంలో షార్టేజ్ ఏర్పడితే ఇండియా మొత్తంలో ఎక్కడ పవర్ ఉన్నా కొనుక్కునే అవకాశాన్ని కల్పించగలిగాం. 7600 మెగావాట్ల స్థాపిత విద్యుత్‌ను 18వేల మెగావాట్లకు తీసుకెళ్లాం. 1600 రామగుండంలో, 4వేలు యాదాద్రి థర్మల్ స్టేషన్‌లో 5600 మెగావాట్ల పవర్ అడిషనల్‌గా వచ్చే సదుపాయం కల్పించాం. మొన్ననే ఎన్టీపీసీ 1600 మెగావాట్లను ప్రధాని స్వయంగా వచ్చి జాతికి అంకితం చేశారు. వాళ్ల వెంబడిపడి.. తరిమితరిమి దాన్ని చేయించాను. పదిసార్లు రామగుండం వెళ్లి మీకు ఏం కావాలి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అడిగి పనులు పూర్తి చేయించాం. మా ప్రభుత్వం పోయిన తర్వాత ప్రధాని ప్రారంభించారు. ఇప్పుడు ఆ సప్లయ్ అదనంగా వచ్చింది. 1600 మెగావాట్లలో 85శాతం అదనంగా వచ్చింది. ఎన్టీపీసీ ఏం చేస్తుందంటే.. ఏ రాష్ట్రంలో ఉందో.. దానికి 85శాతం ఇస్తుంది. 15 శాతం జాతీయ అవసరాల కోసం తీసుకుంటారు. ఆ ప్రకారంగా అద్భుతమైన కరెంటు 1500 మెగావాట్ల కరెంటు అదనంగా వస్తుంది' అన్నారు.

### ప్రభుత్వం పట్టించుకుంటే యాదాద్రిలో కరెంటు వచ్చేది..

'ఈ ప్రభుత్వం పట్టించుకోని చేస్తలేదు కానీ.. యాదాద్రిలో ఒకటో రెండో యూనిట్లలో కరెంటు వచ్చేది. ఇందులో తెలంగాణకే.. బయటకు ఇచ్చే అవసరం ఉండదు. 1500–1600 మెగావాట్ల కరెంటు వస్తుండే. మరి ఇంత ఉజ్వలంగా తయారైన పవర్ సిస్టమ్ ఇవాళ ఇబ్బందిపడుతుంది. ఇది పరిపాలకుల అసమర్థత అవునా? కదా? మీరే ఆలోచన చేయాలి. పని చేయలేనటువంటి.. చేతగానటువంటి ప్రభుత్వ విధానమనుకోవాలా? దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి. లేక దరిద్రం ఉందంటే అర్థం చేసుకోవచ్చు.. ఉండి దరిద్రం ఎందుకు? ఏ కారణం ? ఇంత అద్భుతమైన పవర్ సిస్టమ్ ఫెయిల్ అవుతుంది రాష్ట్రంలో. ఏడు సంవత్సరాలు నడిచిన సిస్టమ్.. అందుబాటులో ఉన్న కరెంటు స్విచ్ఛాఫ్ చేసినట్లుగా ఎందుకు మాయమైంది. దీనికి ఎవడు సమాధానం చెప్పాలి.. ఎవడు బాధ్యత వహించాలి. ఇది క్రాస్ టాక్ కాదు. ఏడు ఏడున్నరేళ్లు బ్రహ్మాండంగా నడిచిన సిస్టమ్ నడవడం లేదంటే ఎవరి అసమర్థత? ఎవరి వైఫల్యం' అంటూ

### నాలుగు నెలల తర్వాత నా గొంతు విప్పుతున్నా..

'వందకు వందశాతం నేను ఆరోపిస్తున్నా.. అసమర్థ, అవివేక, తెలివితక్కువ కాంగ్రెస్ పార్టీ అసమర్థత. మరేం కాదు. వాళ్లకు తెలివిలేదు పాపం. పవర్ సిస్టమ్‌లో ఐఏఎస్ ఆఫీసర్లను తొలగించి టెక్నోక్రాట్స్‌ను పెట్టాం. వాళ్ల ఆధ్వర్యంలోనే నడిపాం. కాబట్టే సమర్థవంతంగా నడిచింది. వీళ్లు ఐఏఎస్ ఆఫీసర్లను తెచ్చిపెట్టారు. వానికి పట్టదు.. నా మంత్రులకు పట్టదు. తీరిక లేదు మంత్రులకు. రాజకీయాల కోసం తీరిక ఉన్నది కాని.. ప్రజల అవసరాల కోసం తీరిక లేదు. రైతుబంధు వేయడానికి తీరిక లేదు. మేం రైతుబంధు వేస్తే వారం పదిరోజుల్లోనే వేసేవాళ్లం. వీళ్లు అనుమానాలు కలిగించి.. ఐదెకరాలు, మూడెకరాలు.. ఏడెకరాలకు వేస్తమని.. ఏదో విజయం సాధించామని తోకమట్ట. అదేదో గొప్ప ధంబాచారమని.. అదో వేస్ట్ పథకం అన్నట్లు ఇష్టారీతిన మాట్లాడుతున్నరు. ఇది నాలుగో నెల. ఇప్పటి వరకు నేను మాట్లాడలేదు. ఇప్పుడు నా గొంతు విప్పుతున్నా. ఎవరైనా కొత్తగా గెలిస్తే సమయం ఇస్తాం. రెండు మూడు నాలుగు నెలలు సమయం ఇస్తం. వాళ్లు సర్దుకోవాలి. అవగాహన చేసుకోవాలి కదా. ఐదేళ్లు అద్భుతంగా నడిపాం. బ్రహ్మాండంగా మిషన్ భగీరథలో నీళ్లు ఇచ్చాం. రాలేదా? హైదరాబాద్ నగరంలో బయట గ్రామాల్లో ఒక్కనాడు ఒక్క ట్యాంకర్ కనిపించిందా? ఇవాళ ట్యాంకర్ కొనుక్కునే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఆ సమర్థులు ఎవరు. ఇవాళ ఉన్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు కాదా? అంటూ కేసీఆర్ ప్రశ్నించారు.

### మళ్లీ బిందెలెందుకు ప్రత్యక్షమవుతున్నయ్..? నీటిమోతలెందుకు ? రేవంత్ సర్కారు నిలదీసిన కేసీఆర్

మళ్లీ బిందెలు ఎందుకు ప్రత్యక్షమవుతున్నయ్ ? ఎందుకు నీటిమోతలు స్టార్ట్ అయ్యాయంటూ రేవంత్‌రెడ్డి సర్కారు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిలదీశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కేసీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ పాలనలో అద్భుతంగా మారి, ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశంలోనే ధాన్యం ఉత్పత్తిలో నెంబర్ వన్ స్థాయికి చేరుకొని.. ఇంత స్వల్ప కాలంలో ఎందుకు ఈ బాధకు గురి కావాలి ? దీనికి కారణం ఏంటీ. ప్రపంచ దేశాలు, యూఎన్ఓ, 15–16 రాష్ట్రాలు కొనియాడి అమలు చేసుకుంటున్న పథకం మిషన్ భగీరథ. రాష్ట్రంలో ఎందుకు మంచినీళ్ల కొరత రావాలి ? చీఫ్ సెక్రెటరీ స్టేట్‌మెంట్‌లో సోర్సెస్ అన్నీ బారాబరి ఉన్నయ్.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు అద్భుతంగా ఉండవచ్చని చెబుతున్నరు' అని కేసీఆర్ అన్నారు.

### దానికి జర్నలిస్టులే సాక్షి..

'హైదరాబాద్ సిటీలో ఒక రూపాయికే నల్లా కన్షెన్ ఇచ్చి.. 20వేల లీటర్ల ఫ్రీ నీరు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంట్లో నల్లాపెట్టి నీరిచ్చాం. దీనికి జర్నలిస్టులే సాక్షి. దానిలో ఎందుకు లోపం వస్తుంది. ఏంది కారణం ? మేం అసెంబ్లీలో ఛాలెంజ్ చేశాం. నేను స్వయంగా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ టర్మ్‌లోగా భగీరథ కంప్లీట్ చేయకపోతే వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని.. ఓట్లు అడగదని ఛాలెంజ్‌గా చెప్పి పథకాన్ని పూర్తి చేశాం. ఆ తర్వాత ఐదేళ్లు బ్రహ్మాండంగా నడిపాం. బిందెపట్టుకొని ఆడబిడ్డ ఎక్కడా రోడ్డుపై కనిపించలేదు. అన్నీ మామయ్యాయి. మంచినీళ్లు ట్యాంకర్లు ఐదుసంవత్సరాల్లో కనిపించలేదు. ఎందుకు మళ్లీ బిందెలు ప్రత్యక్షమవుతున్నయ్ ? ఎందుకు నీటిమోతలు స్టార్ట్ అయ్యాయి. నీళ్ల ట్యాంకర్లు ఎందుకు విచ్చలవిడి వ్యాపారం చేస్తున్నయ్. హైదరాబాద్ సిటీలో ట్యాంకర్లు పెట్టాల్సిన దుస్థితి ఎందుకు దాపురిస్తుంది ? ఇవీ ఆలోచించాల్సిన విషయాలు' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

# లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే టార్గెట్‌గా..

-మొదటి పేజి తరువాయి

వారికి చెప్పాన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు తన కుమార్తె కావ్యతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు కడియం శ్రీహరి స్పష్టం చేశారు. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

కాగా శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో కడియం శ్రీహరి సమావేశమయ్యారు. ఆయన కూతురు కడియం కావ్య కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరికకు సంబంధించి కార్యకర్తల అభిప్రాయాన్ని శ్రీహరి కోరారు. దీంతో 'మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మా మద్దతు ఉంటుంది' అని నియోజకవర్గ నేతలు చెప్పారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటోందని, నాయకులు అయోమయంలో ఉన్నారని అన్నారు. అరూరి రమేశ్ వద్దు అంటేనే కడియం కావ్యకు వరంగల్ టికెట్ ఇచ్చారని, పార్టీ ఒడిదుడుకుల్లో ఉన్నా.. తాము పోటీ చేయాలనే అనుకున్నామని చెప్పారు. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా మంది నాయకులు పార్టీని వీడి ఇతర పార్టీల్లో చేరారని, జిల్లాలో పార్టీ బలహీన పడిందని అన్నారు.

### అధికారంలో ఉన్నా విపక్షంలాగే ఉన్నాం

పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నా.. తన వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే ఉన్నారని కడియం శ్రీహరి అన్నారు. ఇప్పుడేమో అధికారం లేక ప్రతిపక్షంలో ఉన్నామని పేర్కొన్నారు. మొదటిసారి పోటీ



చేస్తున్న కడియం కావ్యను ఓడిపోయే పార్టీ నుంచి పోటీ చేయించవద్దనుకున్నామని తెలిపారు. తాను ఇంకా పార్టీ మారముందుకే తనపై విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికీ అన్యాయం చేయలేదని, కానీ.. తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్, పసునూరి దయాకర్ పార్టీ మారినప్పుడు ఎవరూ మాట్లాడలేదని, ఇప్పుడు మాత్రం అందరూ మాట్లాడుతున్నారని తెలిపారు. కొంత మంది నెలల తరబడి పార్టీలో చేరతామని కాంగ్రెస్ వారి ఇళ్ల చుట్టూ తిరిగినా వారు చేర్చుకోలేదని, కానీ.. ఆ పార్టీ వాళ్లే తన ఇంటికి వచ్చి పార్టీలో చేరమని అడుగుతున్నారని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రస్థానంలో తాను ఒక్క తప్పు కూడా చేయలేదని, ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, రియల్ ఎస్టేట్, భూ కబ్జాలు చేయలేదని, ప్రైవేటు యూనివర్సిటీలు పెట్టుకోలేదని అన్నారు. తనను విమర్శించే నైతిక అర్హత ఏ ఒక్కరికీ లేదన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తనపై ఒక్క కేసు కూడా లేదన్నారు. చాలా మంది పార్టీని, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ఆస్తులు కూడబెట్టుకున్నారని తెలిపారు. తనను ఆశీర్వదించినట్లే తన కుమార్తెనూ ఆశీర్వదించాలని నేతలను కడియం శ్రీహరి కోరారు.

## ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం!

సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికలకు ముందు కీలక నిర్ణయం తీసుకున్నారు. లోక్ సభ ఎన్నికల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ముగ్గురితో కూడిన కమిటిని రేవంత్ రెడ్డి శనివారం ప్రకటించారు. అయితే లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ భారీగా పోటీ ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే 13 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే పార్టీ ఉన్నవారికి కాదని.. పారాచూట్ నేతలకు టికెట్లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొంత మంది నేతలు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం లేదని మండిపడుతున్నారు. దీంతో టీపీసీసీ ఓ కమిటి వేయాలని నిర్ణయించింది. దాని ప్రకారమే కమిటీ వేశారు. అయితే 4 స్థానాలు మినహా అభ్యర్థులందరినీ ప్రకటించిన తర్వాత ఈ కమిటి ఎందుకని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, మల్కాజ్ గిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవెళ్ల నుంచి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి డాక్టర్ మల్లు రవి, నల్గొండ నుంచి రఘువీర్ రెడ్డి, జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కర్, మహబూబాబాద్(ఎస్టీ) నుంచి బలరామ్ నాయక్, మహబూబ్ నగర్ నుంచి వంశీ చందర్ రెడ్డి, ఆదిలాబాద్ (ఎస్టీ) నుంచి ఆత్రం సుగుణ, నిజామాబాద్ నుంచి తాటిపర్తి జీవన్ రెడ్డి, మెదక్ నుంచి నీలం మధు, భువనగిరి నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి పోటీ చేయనున్నారు.

## నెక్స్ట్ ఎవరు!




-మొదటి పేజి తరువాయి

పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. రాధా కిషన్ రావును విచారిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. రాధా కిషన్ రావు విచారణ తర్వాతా మరో ఇద్దరి అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ప్రణీత్ రావుతో భుజంగరావు, తిరుపతన్న నడిపిన వ్యవహారంపై పోలీసులు ప్రధాన దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

### హైదరాబాద్‌కు సుత్రధారి!

తెలంగాణలో సంచలనం సృష్టించన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ) ఫోన్ టైపింగ్ కేసులో కీలక పరిమాణం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారి అయిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు అమెరికా నుంచి వస్తున్నట్లు సమాచారం. అమెరికా నుండి రేపు (సోమవారం) హైదరాబాద్‌కు రానున్న తెలుస్తోంది. ఫోన్ టాపింగ్ కేసులో కీలకంగా ఉన్న ప్రభాకర్ రావు చుట్టూ.. ఈ కేసు తిరుగుతున్న విషయం తెలిసిందే.

ప్రభాకర్ రావును విచారిస్తే సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉంది. ప్రభాకర్ రావు విచారణ అనంతరం బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎస్ఐబీ చీఫ్‌గా ఉండి ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డ ప్రభాకర్ రావు.. రాజకీయ నేతలు, ప్రముఖులు, వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారు. ఇక.. ఇప్పటికే ఈ కేసులో అదనపు ఎస్పీలు నాయిని భుజంగరావు, మేకల తిరుపతన్న కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. అదే విధంగా టాస్క్‌ఫోర్స్ మాజీ ఓఎస్డీ పి.రాధాకిషన్‌రావుకు సైతం14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.


సిట్ అధికారులు రాధాకిషన్‌రావుతో పాటు భుజంగరావు, తిరుపతన్నలను ప్రధానంగా రెండు కోణాల్లో ప్రశ్నించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావుతో వీరికి ఉన్న సంబంధాలు, ఆయన ఆదేశాల మేరకు చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై ఎక్కువగా దృష్టి పెట్టారు. డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావు నేతృత్వంలోని బృందం సహాయంతో వీరు ప్రతిపక్ష నేతలు, కీలక వ్యక్తులతో పాటు వ్యాపారుల ఫోన్లూ ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలు తెలుసుకున్నారు. ఈ రకమైన ఆదేశాలు ఎవరు ఇచ్చారు? గుర్తించిన వివరా లను తొలుత ఆ వ్యక్తులకు చెప్పేవారా? అనే కోణాల్లో సిట్ ప్రశ్నించింది. వీరి వేధింపుల నేపథ్యంలో ఓ పార్టీకి వివిధ రూపాల్లో విరా ళాలు ఇవ్వడంతో పాటు ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు తదితరులకు కప్పం కట్టిన వాళ్లల్లో బడా బిల్డర్లు, జ్యువెలరీ దుకాణాల యజమా నులు, రియల్టర్లతో పాటు హవాలా వ్యాపా రులూ ఉన్నట్టు సిట్ అనుమానిస్తోంది. ఈ ముగ్గురినీ ప్రశ్నించిన సిట్ అధికారులు దీనికి సంబంధించి కీలక సమాచారం సేకరించారని తెలిసింది. రాచకొండ ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ భూపతి గట్టుమల్లును శుక్రవారం తెల్లవారు జామున విడిచిపెట్టారు. దాదాపు ఆరుగంటల పాటు రాధాకిషన్‌రావుతో కలిపి గట్టుమల్లును ప్రశ్నించిన సిట్ ఆయన నుంచి వాంగ్మూలం నమోదు చేసింది. ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్‌ల్లో పనిచేసిన అనేక మంది అధికారులు, సిబ్బందినీ సిట్ విచారిస్తూ వారి నుంచి వాంగ్మూలాలు సేకరిస్తోంది. ఇప్పటి వరకు 47మంది నుంచి స్టేట్‌మెంట్స్ రికార్డు చేశారని సమాచారం.

రాధాకిషన్‌రావు, నాయిని భుజంగరావు, మేకల తిరుపతన్నలు అక్రమ ఆస్తులు కూడబెట్టారని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కొన్ని ప్రాథమిక ఆధారా లు సేకరించారు. ఈ అంశాలను క్రోడీకరిస్తూ అవినీతి నిరోధక శాఖకు సమాచారమివ్వాలని సిట్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వివరాలు అందిన తర్వాత ఏసీబీ అధికారులు ఆదాయా నికి మించిన ఆస్తుల కేసు నమోదు చేయనున్న ట్లు సమాచారం. మరోపక్క అక్ర మ ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉండి, అరెస్టు అయిన అధికారుల పూర్వాపరాల ను ఉన్నతా ధికారులు పరిశీలిస్తున్నారు. వీరు గతంలో ఎక్క డెక్కడ పనిచేశారు? ఆయాచోట్ల వీరిపై ఉన్న వివాదాలు ఏంటి? కేసులు ఉన్నా యా? అని ఆరా తీస్తున్నారు.

తిరుపతన్నపై పెద్దగా వివాదాల్లేనప్పటికీ.. భుజంగ రావు సర్వీసు మొత్తం అక్రమ దందాలతోనే సాగిందని అధికారులు గుర్తించినట్టు తెలుస్తోంది. రాధాకిషన్‌రావు ఉప్ప ల్ ఏసీపీగా ఉండగా 2013లో చోటు చేసుకున్న యాంజాల్ శ్రీధర్‌రెడ్డి అలియాస్ ఉప్పల్ వైఎస్సార్ ఆత్మహత్య కేసును అధికా రులు తవ్వుతున్నారు. అప్పటి రామంతాపూర్ కార్పొరేటర్ పరమేశ్వర్‌రెడ్డితోపాటు రాధా కిషన్‌రావు వేధింపులతోనే ఉప్పల్ వైఎస్సార్ ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదైంది. 2007లో జరి గిన పరమేశ్వర్‌రెడ్డి సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి హత్య కేసులో ఉప్పల్ వైఎస్సార్ నిందితుడు. ఇతడు మరికొందరితో కలిసి పరమేశ్వర్‌రెడ్డికి హత్యకు కుట్ర పన్నిన ఆరోపణలపై ఉప్పల్ వైఎస్సార్ తదితరులను పోలీ సులు 2013 జూన్‌లో అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి రాధా కిషన్ రావు రూ.10 లక్షల లంచం డిమాండ్ చేసి వేధించడంతోనే ఉప్పల్ వైఎస్సార్ ఆత్మహత్య చేసుకున్నట్టు అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసు ఇప్పటికీ ట్రయల్ పూర్తి కాకపోవడానికి కారణాలను ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు.

## సన్‌డే

-మొదటి పేజి తరువాయి



పేర్కొంది. రాత్రి ఉష్ణోగ్రతలు సైతం పెరిగే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ రాత్రి సమయాల్లో సాధారణం కంటే వేడిగా ఉండే అవకాశాలున్నాయని పేర్కొంది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉన్నది చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో రాత్రిళ్లు సాధారణం కంటే వేడిగా ఉండే ఛాన్స్ తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. 14 జిల్లాల్లో ఎండలు 40–44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ విభాగం తెలిపింది. 19 జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు వివరించింది. నల్గొండ జిల్లా శివన్నగూడెంలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయ్యినట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపింది. లక్కవరం రోడ్ (సూర్యాపేట)లో 43, భద్రాచలం (కొత్తగూడెం)43, సుజాత నగర్ (కొత్తగూడెం) 42.9, తడకమల్ల (నల్గొండ) 42.9, మునగాల (సూర్యాపేట) 42.9, కల్దుర్కి (నిజామాబాద్) 42.8, ఆదిలాబాద్ జిల్లా కేంద్రం 42.8, నేరేడెగొమ్ము 42.8, తిమ్మాపూర్ (నల్గొండ) 42.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది.

## సంపాదకీయం

# జాతీయ పతాకానికి 103 వసంతాలు

భారతదేశంతో బాటు ప్రపంచంలోని చాలా దేశాల జాతీయ పతాకాలు మూడు రంగులవే. భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమాధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. గాంధీజీ కోరిక మేరకు 1921 మార్చి 31న వెంకయ్య జాతీయ జెండాకు రూప కల్పన చేశారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు. మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు.

1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి. 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. 1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు. 1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, మార్చి 31న ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మదత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది. 1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ వారి నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందటానికి కొద్ది రోజుల ముందు, 1947 జులై 22న న జరిగిన రాజ్యాంగ అసెంబ్లీ సమావేశంలో భారత జాతీయ పతాకాన్ని ఇప్పుడు ఉన్న రూపంలో స్వీకరించారు. స్వతంత్ర భారతదేశ జాతీయపతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయపతాకంగా ఉద్వేగభరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హొమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు. 1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. ఆయన కృషిని ఆనాటి బ్రిటీషు ప్రభుత్వముకూడా గుర్తించడముతో ఆయనకు "పత్తి వెంకయ్య" అని పేరు వచ్చింది. తరువాత నెల్లూరు చేరి, 1924 నుండి 1944 వరకు అక్కడే ఉంటూ మైకా (అభ్రకం) గురించి పరిశోధన చేశారు. వజ్రకరూరు, హంపిలలో ఖనిజాలు, వజ్రాలు గురించి విశేషంగా పరిశోధనలు జరిపి ప్రపంచానికి తెలియని వజ్రపు తల్లిరాయి అనే గ్రంథం రాసి 1955లో దాన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రభుత్వం వెంకయ్యను ఖనిజ పరిశోధక శాఖ సలహాదారుగా నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు పనిచేసారు. అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది. 1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక



నిజాం నిరంకుశ పాలనలో బానిసలుగా బతుకుతున్న వారి స్వేచ్ఛకోసం, తమ జీవితాన్ని త్యజించిన వారిలో 'సర్దార్ జమలాపురం కేశవరావు' ముందు వరుసలో నిలుస్తారు.. కట్టెదుట జరుగుతున్న అన్యాయాలకు చూస్తూ, సహిస్తూ ఉండలేక ప్రజల్లో ధైర్య సాహసాలను నూరిపోయడమే ఏకైక లక్ష్యంగా జీవితాంతం మందుకు సాగారు. హైదరాబాద్ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీకి జీవంపోసి, ప్రజా శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నేత, త్యాగశీలి సర్దార్ జమలాపురం కేశవరావు. సత్యాగ్రహిగా, క్విట్ ఇండియా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్రమహాసభ నిర్వాహకుడిగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా, ఆదివాసీ, దళిత జనోద్ధారకుడిగా, పత్రిక స్థాపకుడిగా ఇలా కొన్ని ఎన్నో కార్యకలాపాలు చేపట్టి హైదరాబాద్ రాజ్య ప్రజల్లో చైతన్యాన్ని, ధైర్యాన్ని నింపిన మహోన్నతుడు కేశవరావు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచు కుంటారు. తెలంగాణ కేసరిగా, 'దక్కన్ సర్దార్'గా బిరుదులందుకున్న జమలాపురం కేశవరావు తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి కాంగ్రెస్‌కు, తెలుగు వారి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోశారు. దక్కన్ సర్దార్‌గా, ఉక్కు మనిషిగా ప్రజలు పిలుచుకునే కేశవరావు నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3 న జమలాపురం వెంకట రామారావు, వెంకట నరసమ్మలకు తొలి సంతానంగా జన్మించారు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని తీవ్రంగా కలవర పరచాయి. ఎర్రుపాలెం లో ప్రాథమిక విద్య అనంతరం, హైదరాబాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. వందేమాతరం గీతాలాపనను నిషేధించినందుకు నిరసనగా, కళాశాల విద్యార్థులను కూడగట్టి, నిరసనోద్యమంలో కాలూనారు. గీతాన్ని ఆలాపించనివ్వకపోతే తరగతులకు హాజరు కాబోమని హెచ్చరించారు. దీంతో చివరకు నిజాం పాలకవర్గం నిషేధాన్ని ఎత్తివేయక తప్పలేదు. ఈఘటన తర్వాత కేశవరావు ఆలోచనా పరిధి మరింత విస్తృతం అయింది. నిజాం పాలనలో కొనసాగుతున్న వెట్టి చాకిరితో అష్టకష్టాలకు గురవుతున్న ప్రజలను చూసిన కేశవరావు చలించి పోయారు. ప్రజలను విముక్తం చేయడానికి తెలంగాణ జిల్లాల్లో...ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కేశవరావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. ఆ క్రమంలోనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల, గాంధీ సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితుడయ్యారు.

1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనాడు. ఆంధ్రపితామహుడుగా మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని ప్రతి పల్లెలోనూ ప్రచారం గావించారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు కృషి చేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపడానికి ప్రత్యేక శ్రద్ధను కనపరిచేవారు. 1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి, దానికి మొదటి అధ్యక్షుడయ్యారు. 1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవిందరావు నానక్, జనార్ధనరావు దేశాయ్, రావి నారాయణరెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లో సర్దార్‌ను దీక్ష చేయనివ్వొద్దని నిజాం ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. మధిరలో అడుగడుగునా పోలీసులను మోహరించింది. అయినా భారీ సంఖ్యలో ప్రజలు దీక్ష వేదిక దగ్గరకు చేరుకున్నారు. అప్పుడే ఎవరూ ఊహించని విధంగా రైతు వేషంలో దీక్ష వేదిక దగ్గరకు వచ్చాడు కేశవరావు. వెంటనే మహాత్మాగాంధీకి జై, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ జై అని దిక్కులు పెక్కటిల్లేలా నినాదించారు. అరెస్టు చేసి నిషేధాన్ని ఉల్లఘించి సత్యగ్రహ దీక్ష చేశారంటూ కేశవరావుకు 18 నెలలు జైలు శిక్ష విధించారు. వరంగల్ జైలులో ఎనిమిది నెలల శిక్షను అనుభవించిన తర్వాత కేశవరావుతో సహా రాజకీయ ఖైదీలందరినీ నిజామాబాద్ జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలయ్యాక కూడా అదే పోరాట పంథాను కేశవరావు కొనసాగించారు. అంటరానితనం నిర్మూలించేందుకు, ఆదివాసీల అభివృద్ధికి కూడా ఉద్యమం చేశారు.

1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసే బాధ్యత వహించారు. 1946లో మెదక్ జిల్లా కందిలో కేశవరావు అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ సందర్భంగా నిర్వహించిన బ్రహ్మాండమైన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువలేనిది. దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు కారాగార శిక్ష విధించింది. యావత్ భారత దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు వంటి నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం. నిజాం సంస్థానం భారత దేశములో విలీనమైన తరువాత, 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌పై పోలీసు చర్య అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలను తీవ్రంగా నిరసించిన మొట్టమొదటి కాంగ్రెస్ వ్యక్తి కేశవరావు. అప్పటి మిలిటరీ అధికారి నంజప్పను నిలదీసిన నిజమైన ప్రజానాయకుడు సర్దార్. కాంగ్రెస్ పార్టీలో ఉండి జాగీర్దార్లను, జమిందార్లను విమర్శించమంటే ఆనాడు నిజంగా ఒక సాహసమే. నంజప్ప నేతృత్వంలో మిలిటరీ వారు కమ్యూనిస్టుల ఏరివేత పేరిట జరిగిన హింసా కాండను, ముస్లిముల ఊచకోతను కేశవరావు ఖండించారు. ప్రజల పక్షాన నిలిచారు. "మనం ఏ ప్రభుత్వాన్ని అయినా సరే అది రాష్ట్ర, జాతీయ ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం అయినా, కాంగ్రెసు కాని ప్రభుత్వం అయినా అమాయక ప్రజలపై అత్యాచారాలు జరపడాన్ని సహించబోము. నంజప్ప మన ప్రభుత్వంలో ఒక అధికారి మాత్రమే. యింకా స్పష్టంగా చెప్పాలంటే ఆయన మన ప్రజలకు సేవకుడు. ఆయన యధేచ్ఛగా ప్రవర్తించడానికి, మేము అనుమతించడానికి సిద్ధముగా లేము. ఆయన చేస్తున్న అకృత్యాలు నిజాం తొత్తులైన జాగీర్దార్లను, నాజీ హిట్లరును తలదన్నిన నిజాంను మరిపిస్తున్నది. నంజప్ప తెలంగాణ రక్షకుడిగా కాక, భక్షకుడిగా వచ్చినట్లు అనిపిస్తున్నది." అని డోర్నకల్లులో జరిగిన సభలో కేశవరావు ఎలుగెత్తి చాటారు.

సర్దార్ కేశవరావు భాషారాష్ట్ర సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకి. తెలంగాణ అస్తిత్వాన్ని స్థిరీకరించాలని కోరుకున్నారు. కన్నడ, మరాఠీ భాషా ప్రాంతాలతో కలిసి పోయిన హైదరాబాద్ రాష్ట్రం అలాగే ఉండాలని వాంచించారు. అలాగే జమిందారి, జాగిర్దారీ వ్యవస్థలతో అతలాకుతలమైన తెలంగాణను విశాలాంధ్రలో కలిపినట్లయితే ఏమాత్రం మేలు జరగదని నొక్కి చెప్పారు. విద్యాపరంగా, సామాజిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయకుండా విశాలాంధ్ర ఏర్పాటు వల్ల స్థానికులపై స్థానికేతరుల అజమాయిషీ ఆరంభ మవుతుందని ముందుగానే ఊహించిన అనుభవశాలి ఆయన. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ సభలు, సమావేశాలు జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త మాదిరిగా పందిళ్ళు వేయడానికి, కర్రలు కూడా నాటి నిరాడంబరతకు, పార్టీ పట్ల అంకితభావంకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి, అంతలా పార్టీకి సేవ చేసిన ఆయనకు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల మూలంగా రావాల్సినంత పేరు, దొరకాల్సిన గౌరవం రాలేదు. చేపట్టిన ప్రతి ఉద్యమం లోనూ విజయాల్ని సాధించిన ఆయన స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ద్రోహం చేశారు. ఆయన ఎదుగుదలను అడ్డుకున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందేలా పరిస్థితులు కల్పించారు. జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలోని నాయకులు చేసిన మోసం, కలగలిసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అయిన కేశవరావు1953, మార్చి 29న తన 46వ ఏట మరణించారు.

# భారత దేశ పాశ్చాత్య వైద్యురాలు

ఆనందీబాయి గోపాల్‌రావ్ జోషి మొదటి భారతీయ మహిళా వైద్యులలో ఒకరు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మెడిసిన్ పట్టభద్రులు కావడంతో పాటు, స్నాతకోత్తర విద్య ( పోస్ట్ గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన భారతీయ సంతతికి చెందిన మొదటి మహిళ ఆమె. భారత దేశం నుండి అమెరికన్ గడ్డపై అడుగు పెట్టిన మొదటి మహిళ కూడా ఆమెనే అని భావిస్తారు. ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి (మార్చి 31, 1865 – ఫిబ్రవరి 26, 1887) పూణే (మహారాష్ట్ర) లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకున్నారు. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టారు. గోపాల్ రావు, కళ్యాణ్ లో తపాలా గుమాస్తాగా పనిచేసేవారు. తరువాత, ఆయన అలీభాగ్, చివరకు కలకత్తా బదిలీ అయ్యారు. విద్య పట్ల ఆనందీబాయికి ఉన్న ఆసక్తి గమనించి, సంస్కృతం కంటే ఆంగ్ల భాష నేర్చుకోవడం ముఖ్యమని భావించారు. ఆంగ్లం నేర్చుకోవడానికి సహాయం చేశారు. 14 సంవత్సరాల వయస్సులో, ఆనందీబాయి ఒక బాలుడికి జన్మనిచ్చింది. అవసరమైన వైద్య సంరక్షణ అందుబాటులో లేక పోవడంతో బాలుడు పది రోజుల్లో చనిపోయాడు. ఈ సంఘటన ఆనందీబాయి జీవితంలో ఒక మలుపును తీసుకొచ్చింది. ఆమె వైద్యురాలు కావడానికి ప్రేరణనిచ్చింది. గోపాల్ రావు సామాజిక భావాలు కలిగిన వ్యక్తి. విద్య నేర్చుకోవడానికి ఆ రోజుల్లో ఆనాటి బ్రాహ్మణుల కుటుంబాలలో మహిళలకు పరిమితులు ఉండేవి. విదేశాలకు బ్రాహ్మణులు వెళ్లడం నిషేధమైన కాలమది. అయినా ఆమె భర్త తన భార్య వైద్య శాస్త్రాన్ని అభ్యసించడానికి ప్రోత్సహించాడు. ఆమెకు అమెరికాలో విశ్వ విద్యాలయం ప్రవేశం కొరకు ప్రయత్నాలు సాగించారు. 1880 లో, అయన రాయల్ విల్డర్ (ఒక ప్రసిద్ధ అమెరికన్ మిషనరీ) కు వ్రాసిన లేఖలో ఆనందీబాయికి యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య అధ్యయనం చేయడానికి గల ఆసక్తిని పేర్కొంటూ, తన కోసం అమెరికాలో సరైన ఉద్యోగానికై అభ్యర్థించారు. ఇద్దరు ఆలుమగలు క్రైస్తవ మతం స్వీకరిస్తే సహాయం చేయగలనని విల్డర్ ప్రతిపాదించాడు. అయితే ఈ ప్రతిపాదన జోషి దంపతులకు ఆమోదయోగ్యం కాలేదు. అయితే విల్డర్ ఈ ఉత్తరప్రత్యుత్తరాలను తన సొంత పత్రికైన ప్రిన్స్టన్ మిషనరీ రివ్యూలో ప్రచురించాడు. రొస్సెల్, న్యూజెర్సీకి చెందిన థియోడెసియా కార్పెంటర్ అనే మహిళ తన దంత వైద్యుని కోసం ఎదురుచూస్తూ ఆయన కార్యాలయంలో యాధృచ్ఛికంగా సదరు పత్రికలో ఆనందీబాయి గురించి చదివింది. వైద్యవిద్య చదవాలన్న ఆనందీబాయి తపన, దాన్ని ప్రోత్సహిస్తున్న భర్త యొక్క వృత్తాంతం ఆమెను కదిలించింది. ఆనందీబాయికి ఉత్తరం వ్రాసి తాను ఆనందీబాయి అమెరికాలో ఉండటానికి వసతి సహాయం చేయగలనని ముందుకు వచ్చింది. కార్పెంటర్‌కు, ఆనందీబాయికి మధ్య అనేక విషయాలపై ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయి. వారు పరస్పరం సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలలో బాల్యవివాహం కారణంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా ఒకటి కావటం విశేషం. " సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలను కుంటుందో వెల్లడించారు. అనందీబాయి, ఆమె భర్త అనుభవించిన ఇబ్బందుల గురించి తన ఉపన్యాసంలో వివరించారు. భారత దేశంలో హిందూ మహిళా వైద్యురాళ్ల అవసరం గురించి, అలాగే ఆమె భారత దేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించారు. అయితే తాను క్రైస్తవ మతాన్ని స్వీకరించనని మాత్రం నొక్కి వక్కాణించారు. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు ఆమె అందుకున్నారు. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపారు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లారు. ఆనందీబాయి కలకత్తా నుండి న్యూయార్క్ వరకూ నౌకలో ప్రయాణం చేసారు. ఈ ప్రయాణంలో ఆమెకు తోడుగా ఇద్దరు ఆంగ్ల మహిళలు ఉన్నారు. విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్య విద్యాభ్యాసానికి అమెరికాలో అడుగు పెట్టారు. 1883 జూన్ లో న్యూయార్క్‌లో ఈమెను స్వాగతించ డానికి కార్పెంటర్ వచ్చింది. అమెరికాలో మిసెస్ కార్పెంటర్ అతిథిగా ఆమె ఇంటికి చేరుకున్నారు. న్యూయార్క్ లో 1983లో థియోడిసియా కార్పెంటర్ ఆనందీబాయి బస, పోషణ బాధ్యత వహించింది. ఆనందీ, కార్పెంటర్ అత్యంత ఆత్మీయులుగా మారారు. కార్పెంటర్ ఆనందీబాయిని కుమార్తెగా భావించి అభిమానించింది. ఆనందిని చూసి కార్పెంటర్ విస్మయం చెందగా, అమెరికా వైవిధ్యం అనందినీని విస్మయ పరిచాయి. పెన్సిల్వేనియా మహిళా వైద్యకాలేజీలో వైద్యవిద్యకై ఆమె దరఖాస్తు చేసుకున్నారు. మొట్ట మొదటి మెడికల్ క్యాంప్ నిర్వహించిన పెంసెల్వేనియా మెడికల్ కాలేజ్ వారికి ఆమె తనూ పాల్గొనేందుకై ఒక లేఖ వ్రాసారు. అదే ప్రపంచ మొట్టమొదటి మహిళా మెడికల్ క్యాంప్. (ఇది ప్రపంచంలోనే ఈ తరహా మొదటి కార్యక్రమం). రేచెల్ బాడ్లీ, కాలేజీ డీన్, ఆమెకు ఈ విద్యా కోర్సుకై అర్హతను ఇచ్చారు. ఫిలడెల్ఫియా విశ్వ విద్యాలయంలో ఆమెను వదిలిన సందర్భంలో కార్పెంటర్ పసిపిల్లలా విలపించడం వారి మధ్య అనుబంధాన్ని తెలియ జేస్తుంది. కాలేజీ సెక్రెటరీ, సూపరింటెండెంట్ సుదూరం నుండి విద్యాభ్యాసానికి వచ్చిన ఆనందీ గోపాలును చూసి ప్రభావితమై ఆమెకు అక్కడ ఉన్న 3 సంవత్సరాలు 600 అమెరికన్ డాలర్లను ఉపకార వేతనం ఏర్పాటు చేసింది. 19వ యేట ఆమె తన వైద్య విద్యను ప్రారంభించారు. అయితే ఆమె అమెరికాలో ఎదుర్కొన్న ప్రధాన సమస్య శీతోష్ణస్థితి. అయినా ఆమెకు కాలేజి వారు ఏర్పాటు చేసిన గదిలో సరైన " ఫైర్ ప్లేస్ " లేనందున ఫైర్ ప్లేస్ నుండి అత్యధికంగా పొగరావడం వలన ఆమెకు చలి కాని లేక పొగ కాని భరించ వలసిన పరిస్థితి ఎదురైంది. రెండు సంవత్సరాల అమెరికా వాసం తరువాత ఆమెకు అపస్మారకం, తీవ్రజ్వరం అధికమైంది. అప్పుడు మొదలైన దగ్గు ఆమెను చివరి వరకు వదిలి పెట్టలేదు. ఆమె తీవ్ర ఆరోగ్య సమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ పరీక్షలు రాశారు. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది. భారత దేశానికి తిరుగు ప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకా ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్స చేయడానికి నిరాకరించడానికి కారణం ఆమె భారతీయురాలు కావడమే. 1886 చివరి భాగంలో, ఆనందిబాయి భారత దేశానికి తిరిగి వచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమె కొల్హాపూర్ సంస్థానానికి వైద్యురాలిగా నియమించ బడింది.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కీట్స్ పంపిణీ

**వాస్తవ నేస్తం,ఖమ్మం:** జిల్లా కేంద్రములో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ పీటర్ నాయక్ అన్నారు. ఈ నేపథ్యంలో రంజాన్ మాసం ఎంతో పుణ్యాల మాసమని అందరినీ అల్లాహ్ చల్లగా చూడాలని పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలో అర్హులైన 45 మంది నిరుపేద ముస్లింలకు పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ కీట్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పీటర్ నాయక్ మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా రూపంలో దానధర్మాలు చేసే ప్రత్యేక మాసమని అందుకే ఈ రంజాన్ మాసాన్ని ఈద్-ఉల్-ఫితర్ అంటారన్నారు. నిరుపేద ముస్లింలకు నిత్యావసరాల వస్తువులతో పాటు బియ్యం, సేమియా, డ్రై ఫ్రూట్స్. పంచదార, రిఫైండ్ ఆయిల్, వెయ్యి రూపాయల



విలువ గల ఒక్కో కిట్ పండుగ సామాగ్రిని 45 మంది నిరుపేద ముస్లి%శీ%లకు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నారన్నారు. ఇకనుంచి ప్రతి రంజాన్ పర్వ దినోత్సవం రోజున నిరుపేద ముస్లింలకు తనవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసిన జర్నలిస్ట్ జానీపాషా, సీకే న్యూస్ ఛానెల్ చైర్మెన్ భూక్యా ఉపేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ ఏర్పాటు



**వాస్తవ నేస్తం,ముధోల్:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీని శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కమిటీలో డాక్టర్ రమాదేవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ లోలం శ్యాంసుందర్, విలాస్ గాదేవార్, డాక్టర్ కిరణ్ కోమూరెవర్ సభ్యులుగా ఉంటారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పర్టీలో చేరడంతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న ముధోల్ ఎస్సై సాయికిరణ్



**వాస్తవ నేస్తం,ముధోల్:** సినిమాలలో మాత్రమే చూసే కొన్ని దృశ్యాలు మన దగ్గరనే జరుగుతుంటాయి అలాంటి దృశ్యమే మన నిర్మల్ జిల్లా ముధోల్ లో చోటుచేసుకుంది. హైదరాబాద్ నుండి కల్లూరు కు వెళ్తున్న టాటా వాటర్ బాటిల్ ఐచర్ వాహనం ముధోల్ లోని భారత్ పెట్రోల్ బంక్ సమీపం వద్ద అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తా పడడం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన డ్రైవర్, అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో సమయానికి వచ్చిన ఎస్సై క్షతగాత్రున్ని పోలీసు వాహనంలో భైంసా ఏరియా ఆసుపత్రికి దగ్గరుండి తీసుకెళ్లి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో ఎస్సై ను పలువురు అభినందిస్తూ సెల్యూట్ చేస్తున్నారు.

# సుభాష్ పత్రీజీ ఆశయాలు నెరవేర్చాలి

**బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ సత్యనారాయణ గౌడ్**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట లోని ఇన్నెంట్ ఎనర్జీ పిరమిడ్ మెడిటేషన్ సెంటర్ ను బాయిని కృష్ణ మాస్టర్ ఆధ్వర్యంలో ఎస్ఆర్కె కలర్ ల్యాబ్ లో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ ప్రకాష్, బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాల్గొని పిరమిడ్ కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కాళికా హనుమాన్ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ధ్యానం అనేది అత్యంత శక్తివంతమైనది అని అన్నారు. ధ్యానం చేయడం వలన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. సదాశివపేట పట్టణం సిద్ధాపూర్ గ్రామంలో 180/180 మెగా పిరమిడ్ నిర్మాణ పనులు కొనసాగుతాయని అందుకు ధ్యానులందరూ తమ బాధ్యత వహించి పత్రీజీ గారి ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని, పట్టుదలతో కష్టపడాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రచారక గౌరవ అధ్యక్షులు కరాటే మాస్టర్ అశోక్, రాయపాడు పిరమిడ్ కేంద్రం ధ్యానులు ప్రకాష్ మాస్టర్, సంగీత మాస్టర్, సంగప్ప మాస్టర్, విష్ణు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్, కోట రుక్మాజి బిట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

**- ఇద్దరిపై కేసు నమోదు**

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** అక్రమం గా నిల్వ ఉంచిన మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిరిచెల్మ గ్రామంలో పోలీసులు ఆకస్మిక



తనిఖీలు నిర్వహించి అదే గ్రామానికి చెందిన సురేందర్ గౌడ్ అనే వ్యక్తి వద్ద రూ.16 మద్యం, కేశవ్ గౌడ్ అని వ్యక్తి వద్ద 18,600/- విలువ గల మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇనిస్పెక్టర్ తెలిపారు. ఈ దాడుల్లో సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షయ ఫౌండేషన్ విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు

**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణంలోని నయా నగర్ అక్షయ ఐఐటీ ఫౌండేషన్ విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు మరియు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం కోదాడ శివారు ప్రాంతమైన ఏఆర్ ఏఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బి.యల్ నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎస్. విద్యా సంస్థల సీఈఓ ఎస్ఎస్ రావు ముందుగా విఘ్నేశ్వరుని విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం స్కూల్ యాజమాన్యం ఎస్ఎస్ రావును ఘనంగా సన్మానిం చారు. వారు మాట్లాడుతూ పిల్లల చదువుల విషయంలో ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైందని, తల్లిదండ్రులు పిల్లల అభిరుచికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తూ ఉండాలని, వారిని ఒత్తిడికి గురి చెయ్యొద్దని అన్నారు.జీవితాన్ని మలుపు తిప్పేది పదవతరగతి పూర్తి అయినా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సలహాలతో ఇష్టమైన కోర్స్ ఎన్నుకొని అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలన్నారు.విద్యార్థుల క్రమశిక్షణ పట్ల యస్ యస్ రావు యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు



మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను ముఖ్యఅతిథి చేతుల మీదుగా అందజేసి వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మా నించారు. విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, శిరీష్,ఫాతిమా, సత్యనారాయణ, రాజు, మౌనిక,లావణ్య,కవిత మరియు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధ్యత గల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘన పై ఫిర్యాదు

**- కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** చేయాలనుకుంటే సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు. ఎల క్షన్ కమిషన్ రూపొందించిన సి -విజిల్ ద్వారా ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దేనిపైన అయినఫిర్యాదు చేయొచ్చని సి- విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లనుప్రలోభ పెట్టిన,మద్యం సరఫరా చేసిన,నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసిన, లెక్కకు మించిన ఖర్చు చేసిన, మతపరమైన ప్రసంగాలు చేసిన, ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి మరియు వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన



జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదా వీడియో తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. 100 నిమిషాల లోపే ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాలలోపు జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుందని, తదుపరి ఐదు నిమిషాలలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన ఎస్, ఎస్ టి ,ఎఫ్.ఎస్. టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్ల యితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# అడెల్లి పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి సుభాష్ రాథోడ్

**వాస్తవ నేస్తం,నిర్మల్:** జిల్లాలోని సారాంపూర్ మండలంలోని ఆడెల్లి పోచమ్మ తల్లిని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి సుభాష్ రాథోడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట దత్త, సురేష్, మారుతి తదితరులు ఉన్నారు.



# పిల్లలకు అలాంటివి వాడడం వల్ల ..
# ఆటిజం ముప్పు..!

ప్రతి అమ్మాయి అబ్బాయి తల్లిదండ్రులయ్యారని విషయం తెలిసి చాలా ఆనంద పడుతూ ఉంటారు. ఆ సమయంలోనే తమ పిల్లల్ని పెంపక పైన అతి జాగ్రత్తగా తీసుకుంటూ ఉంటారు.తమ పిల్లలు అందంగా కనిపించాలని..బేబీ కేర్ కోసం కొన్ని రకాల ప్రొడెక్టులను ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు.. ఇందులో ముఖ్యంగా బేబీ వైప్స్ కూడా ఒకటి నిజానికి ఇవి పసిపిల్లల ఆరోగ్యానికి చాలా ప్రమాదాన్ని సృష్టిస్తున్నాయని ఒక అధ్యయనంలో వెళ్ళబడింది. ఇందులో ఉండేటువంటి రసాయనాలు చాలా అనేక తీవ్రమైన వ్యాధులకు కూడా కారణమవుతున్నాయట.. సువాసన రంగు ఇవ్వడానికి బేబీ ప్రొడక్టులలో కొన్ని కెమికల్స్ వినియోగిస్తున్నారని తెలుస్తోంది. ఇవి చాలా హానికరమైనవని పసిపిల్లల శరీరం పైన కూడా ఎన్నో దుష్ప్రభావాలను కూడా చూపిస్తున్నాయట.. ఇటీవలే ఒక పరిశోధనలో ఈ విధమైన రసాయని కలిపిన బేబి ప్రోడక్ట్ వల్ల పిల్లలలో ఆర్టిజం మల్టిపుల్ స్కిరోసిస్ కు కారణమవుతుందని నిపుణులు సైతం తెలియజేశారు.. అంతేకాకుండా హ్యాండ్ వాష్ చేసుకునేందుకు ఉపయోగిస్తున్న వాష్ సోప్స్ కూడా అనారోగ్యానికి గురి చేస్తున్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. పరిశోధకులు చెబుతున్న ప్రకారం.. నెయిల్ పాలిష్, హ్యాండ్స్ సోప్స్, బేబీ వైప్స్ వంటి వాటిలో ఎక్కువగా కెమికల్స్ ఉపయోగించే ఆర్గానోఫాస్పేట్ , అమ్మోనియం కాంపౌండ్ వంటివి రసాయనాలు ఉపయోగిస్తున్నారని ఇవి పిల్లల మెదడు లోని నరాల వరకు వెళ్లి దెబ్బతీస్తాయని దీనివల్ల ఆటిజం వంటి






ప్రమాదాన్ని కూడా ఎదుర్కొంటారని తెలుపుతున్నారు. ఎవరైనా సరే చిన్నపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల భద్రత శుభ్రత కోసం ఎక్కువగా భయపడకూడదు చిన్నపిల్లలకు బేబీ వైప్స్ ని అసలు ఉపయోగించకూడదట. రాఖీ=;ూూజ వంటి రసాయనాలు కలిగిన పదార్థాలు చిన్న పిల్లలకు చాలా ప్రమాదమని తెలిపారు.. అయితే ఈ పదార్థాలు ఎక్కువగా ఫర్నిచర్, నెయిల్ పాలిష్, కార్పెట్ ఎలక్ట్రానిక్, డ్రయర్ సీట్లలో ఎక్కువగా ఉంటుందట రాఖీ=.. ూూజ రసాయనం సూక్ష్మ క్రిములను చంపడానికి ఉపయోగిస్తారు.. ఎక్కువగా క్లీనింగ్ చేసే ఉత్పత్తులు బాడీ లోషన్స్ షాంపూలు వంటి వాటిలో కనిపిస్తుంది. అందుకే పిల్లలకు ఇలాంటి వస్తువులను దూరంగా పెట్టడం మంచిది.

# ఈ మొక్కని ఇంట్లో ఉత్తర దిశలో పెడితే చాలు..

మనం ఇంట్లో వాస్తు ప్రకారంగా ఎన్నో రకాల మొక్కలు పెంచుకుంటూ ఉంటాము. మొక్కలను పెంచుకోవడం మంచిదే కానీ వాస్తు ప్రకారం గా వాటిని ఏ దిశలో ఉంచుకోవాలి అన్న విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. వాస్తు శాస్త్రంలో చెట్లు, మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. ఇంట్లో నాటిన చెట్లు, మొక్కలు పురోగతిని, సంతోషాన్ని, మనిషికి శ్రేయస్సును కలిగిస్తాయని నమ్ముతారు. ప్రతి ఇంట్లో ప్రతికూల శక్తులు ఉంటాయి. వాటిని తరిమివేయడానికి సరైన దిశలో, సరైన స్థలంలో మొక్కలు నాటడం అవసరమని వాస్తు నిపుణులు చెబుతున్నారు. వాస్తులో తులసి మొక్క, దాని ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే.అలాగే తులసి మొక్కే కాకుండా లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందేందుకు మరికొన్ని మొక్కలు ఉన్నాయని, అలాంటిదే వెదురు మొక్క అని తెలుపుతున్నారు. దీన్ని ఇంట్లో పెడితే నెగెటివ్ ఎనర్జీ ఉండదు. వెదురు మొక్కను నాటడం వల్ల వాస్తు శాస్త్రం ప్రకారం.. ఇంట్లో కుటుంబ సభ్యులంతా కలిసి ప్రతిరోజు ఎక్కడైతే కూర్చుంటారో అక్కడ దీన్ని నాటాలి. హాలు కానీ, డ్రాయింగ్ రూమ్ లోకానీ ఈ మొక్కను ఉంచవచ్చట. దీన్ని ఉత్తరంలో ఉంటే కలిసి వస్తుందట. కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ఇది ప్రభావం చూపుతుంది. ఏవైనా అడ్డంకులు ఎదురైనప్పుడు వెదురు కాడను ఎర్రటి గుడ్డలో చుట్టి గాజు పాత్రలో ఉంచాలి. అయితే ఈ వెదురు కొమ్మ పొడిగా ఉండకూడదు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడకపోతే ఆ ఇంట్లో వెదురు మొక్కను నాటాలి. దీనివల్ల ధన లాభం కలుగుతుంది. అంతేకా కుండా విద్యార్థులు విద్యపై పూర్తిస్థాయిలో దృష్టిసారించేందుకు వెదురు మొక్కను పెంచుకోవాలని వాస్తు పండితులు సూచిస్తు న్నారు. చదువుకునే పిల్లలు ఉన్న గదిలో 4 చిన్న మొక్కలు నాటితే వారి మనసు చదువుపైకి మళ్లుతుందని తెలిపారు. ప్రయోజనాలు పొందాలి అంటే దీన్ని సరైన దిశలోనే నాటాలి. సానుకూల శక్తిని పెంచుకోవడంతోపాటు ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.



# జీసస్‌ను సిలువకు ఎందుకు వేశారో తెలుసా ?

గుడ్ ఫ్రైడే పండుగను ఈసారి మార్చి 29న జరుపుకుంటున్నారు. క్రైస్తవ మతస్తుల ఈ పండుగ ప్రభు యేసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా చెబుతారు. ఈ రోజున యేసు క్రీస్తును సిలువవేశారని హిస్టరీ చెబుతుంది. ప్రజలు ఎల్లప్పుడూ సరైన మార్గంలో నడవాలని, మతాన్ని అనుసరించాలనే సందేశాన్ని ప్రభువైన యేసుక్రీస్తు ఇచ్చాడు. అయితే ఈ పండగను క్రైస్తవ సమాజ ప్రజలు అనేక పేర్లతో పిలుస్తారు. చాలా మంది దీనిని గ్రేట్ ఫ్రైడే అని పిలుస్తారు. కొన్ని ప్రదేశాలలో దీనిని బ్లాక్ ఫ్రైడే అని పిలుస్తారు.మరికొంతమంది దీనిని గుడ్ ఫ్రైడే అని పిలుస్తారు. అలాగే ఈ రోజుకు పవిత్ర శుక్రవారం అనే పేరు కూడా ఉంది. దీవెనలు ఇచ్చే, స్వీకరించే రోజు అని అంటారు. అలాగే ఈ రోజున భగవంతుని స్మరించుకోవాలని చెబుతారు. ఈ రోజున క్రైస్తవ మతానికి చెందిన వారు నల్ల బట్టలు ధరించి చర్చికి వెళ్లి ఇక్కడ జీసస్ ను స్మరించుకుంటారు. చాలా మంది బాధలో ఏడుస్తారు కూడా. ఈ ప్రత్యేకమైన రోజున, ప్రియమైనవారికి సందేశాలు పంపుతూ యేసుక్రీస్తు చేసిన త్యాగం ప్రాముఖ్యతను తెలియజేస్తారు. ఏసుక్రీస్తు ఎప్పుడూ తోటివారిని ప్రేమించేవారు. ఎవరికీ హాని తలపెట్టకుండా ఆపదలో ఉన్నవారికి రక్షణగా ఉండేవాడు. అలాగే తమ తోటి వారిని ప్రేమించాలని చెప్పేవారు. యేసుక్రీస్తు ప్రజలకు మానవత్వం పట్ల సానుకూల సందేశాలను ఇస్తూ, మంచి బోధనలు చేసేవారు. అంతే కాదు ప్రాణాపాయంలో ఉన్న ప్రజలను రక్షించి, ఆకలితో అలమటించే పేదవారికి ఆహారం పెట్టేవాడు. దీంతో ప్రజలు యేసుక్రీస్తును దేవుడిగా భావించడం ప్రారంభించారు. ఆయన చెప్పిన మార్గంలోనే ప్రజలు నడవడం మొదలు పెట్టారు. అక్కడ ఉన్న కొంతమంది మత పెద్దలకు ఇది ఇష్టం లేదు. దీంతో ఈ విషయం అప్పటి రోమ్ పాలకుడికి చేరుకుంది. ఏసు క్రీస్తుకు వస్తున్న ఆదరణను చూసిన




మతాధిపతులు దాన్ని సహించలేకపోయారు. ఆయన చేసే పనులపై, ఆయన పై దుష్ప్రచారం చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఏసుక్రీస్తుకు మరణదండన వేయాలని ఆదేశాలు స్వీకరించారు. అప్పటికే ఏసుక్రీస్తు ఎక్కడ ఉన్నాడు అన్న విషయాలు వీరికి తెలియకపోవడంతో ఎలాగైనా కనిపెట్టాలనుకున్నారు. దానికోసం క్రీస్తు శిష్యులలో ఒకరికి 30 వెండి నాణేలను రోమన్ మతాధిపతులు లంచంగా అందించారు. అవి తీసుకున్న క్రీస్తు శిష్యుడు క్రీస్తు జాడను చెప్పి స్త్రవేష్ఠంవఝఅవ అనే తోటలో జీసస్ ప్రార్థన చేస్తున్న సమయంలో రోమన్ సైనికులకు చూపిస్తాడు. దీంతో రోమన్ సైనికులు వెంటనే జీసస్ ను తమ ఆధీనంలోకి తీసుకుని శిలువ వేస్తారు. ఎవరికీ హాని చేయని జీసస్ కొందరు పన్నిన కుట్రలకు ప్రాణాలను కోల్పోయాడు..! అప్పటి నుండి ఈ రోజును గుడ్ ఫ్రైడే లేదా బ్లాక్ ఫ్రైడే గా జరుపుకోవడం ప్రారంభించారు. యేసుక్రీస్తును విశ్వసించే వారు ఆయన త్యాగాన్ని ఎన్నటికీ మరచిపోరు.

# కళ్ళు ఎర్రగా మారుతున్నాయా..



మారుతున్న జీవనశైలి విధానానికి తగ్గట్టుగానే మన ఆహారంలో కూడా ఎన్నో మార్పులను చేసుకుంటూ ఉండడం వల్ల అధిక రక్తపోటు సమస్య కూడా ఎక్కువ అవుతుందని ఒక అధ్యయనంలో వెల్లడించారు..ఒకప్పుడు 40 ఏళ్లు దాటిన వారిలో ఇలాంటి సమస్యలు కాస్త ఎక్కువగా కనిపించేవి కానీ ప్రస్తుతం కేవలం 20 ఏళ్లలోపు నిండిన వారికి ఇలాంటి సమస్యలు కనిపిస్తూ ఉండడంతో వైద్యులు ఆశ్చర్యపోతున్నారు.. హైబీపీ వల్ల కాలక్రమమేన ఇది గుండెకు సంబంధించిన సమస్యలకు కూడా కారణమవుతుందట.. రక్తపోటు అధికంగా ఉందని ముందుగా సూచించే లక్షణాల గురించి ఇప్పుడు ఒకసారి మనం చూద్దాం. అధిక బీపి వల్ల మన శరీరంలో రక్తప్రసరణ వేగం కూడా చాలా పెరుగుతుందట. ముఖ్యంగా ధమనులలో అడ్డంకులు ఏర్పడినప్పుడు రక్తాన్ని పంపించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది.. దీనివల్ల సిరలలో ఒత్తిడి కూడా పెరుగుతుంది. ఇది గుండె ఆగిపోవడానికి ముఖ్య కారణం అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.. సాధారణంగా హై బీపీ ఎక్కువగా ఉన్నవారిలో చెమట గుండె కొట్టుకోవడంలో కూడా వేగం కనిపిస్తుందట. ఇవే కాకుండా మరికొన్ని లక్షణాలలో కళ్ళు చీకట్లుగా అయిపోయిన భావన కల్పించడం.. ఒక్కసారిగా పడిపోవడం వంటివి హైబీపీ లక్షణంగా కూడా ఉంటాయట. కొన్ని సందర్భాలలో ఏ పని చేయకున్నా కూడా చెమట రావడం నిద్రలేమి సమస్యలు ఉండడం వల్ల కూడా హైపిపీ లక్షణాలుగా ఉన్నాయని వైద్యులు తెలుపుతున్నారు.. ఇటీవలే అమెరికన్ హార్ట్ సైంటిస్టులు కొన్ని పరిశోధనలు తెలిపిన ప్రకారం కళ్ళు ఎర్రబడడం కళ్ళల్లో రక్తపు మచ్చలు కనిపించిన కూడా అది హైబీపీకి లక్షణంగా కారణమని తెలియజేశారు. కొన్ని సందర్భాలలో మాత్రం షుగర్ వ్యాధి కలిగి ఉన్న వారిలో కూడా కళ్ళు చాలా ఎర్ర పడుతున్నట్టుగా మనం గుర్తించుకోవచ్చు. ఒకవేళ కళ్ళు ఎర్రబడినట్టుగా ఎక్కువ రోజులు ఉంటే వైద్యుల్ని సంప్రదించడం మంచిది. హాయ్ బిపి ఉండడం వల్ల కళ్ళలోని నరాల పైన చాలా ఒత్తిడి ఏర్పడుతుందని నిపుణులు తెలుపుతున్నారు.

# మీ ఇంట్లో కూలర్ ఉందా?



వేసవి కాలం వచ్చింది. మీ కూలర్ సరైన చల్లదనాన్ని అందించకపోతే దానిని శుభ్రం చేయడానికి ఇది సమయం. చాలా సార్లు దుమ్ము, ధూళి కారణంగా కూలర్ సరిగా పనిచేయదు. మీకు కొన్ని సులభమైన చిట్కాలను తెలియజేస్తాం. వాటి దీని ద్వారా మీరు మీ కూలర్‌ను నిమిషాల్లో శుభ్రం చేయవచ్చు. ఈ చిట్కాలు మీ కూలర్‌ను శుభ్రం చేయడమే కాకుండా దాని శీతలీకరణను కూడా పెంచుతాయి. కాబట్టి, మీరు సులభంగా మీ కూలర్‌ను కొత్తగా ఎలా మార్చుకోవచ్చో ఇప్పుడు తెలుసుకోండి. కూలర్‌ను ఆఫ్ చేయండి: శుభ్రపరచడం ప్రారంభించే ముందు కూలర్ ఆఫ్ చేయండి. ప్లగ్ అవుట్ చేయబడిందని నిర్ధారించుకోండి. ఇది మీ భద్రతను నిర్ధారిస్తుంది.నీరు లేకుండా చేయండి: కూలర్ దిగువన పేరుకుపోయిన నీటిని తీసివేయండి. చాలా కూలర్లు నీటిని హరించడానికి డ్రెయిన్ ప్లగ్‌ని కలిగి ఉంటాయి.ప్యాడ్‌లను శుభ్రం చేయండి: కూలర్ ప్యాడ్‌లను తీసివేసి, వాటిని పూర్తిగా శుభ్రం చేయండి. మీరు వాటిని నీటితో కడగవచ్చు లేదా అవి చాలా మురికిగా ఉంటే వాటిని భర్తీ చేయవచ్చు.ఫ్యాన్ బ్లేడ్‌లను క్లీనింగ్ చేయడం: ఫ్యాన్ బ్లేడ్‌లపై పేరుకుపోయిన దుమ్మును శుభ్రం చేయడానికి మృదువైన గుడ్డను ఉపయోగించండి. ఇది సరళమైన, ప్రభావవంతమైన పద్ధతి. ఇది మీ ఫ్యాన్‌ని మళ్లీ కొత్తగా అమలు చేయడానికి, మెరుగైన గాలిని అందించడానికి సహాయపడుతుంది. మనం కూలర్‌ను సరిగ్గా శుభ్రం చేసినప్పుడు, దాని గాలి చల్లదనం పెరుగుతుంది. శుభ్రతతో కూలర్ ప్యాడ్‌లు గాలిని సరిగ్గా చల్లబరుస్తాయి. ఫ్యాన్ కూడా ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా నడుస్తుంది. ఇది కూలర్ శీతలీకరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. మీరు చల్లగా, తాజా గాలిని పొందుతారు. క్లీన్ కూలర్ వేడి వేసవి రోజులలో మెరుగైన ఉపశమనాన్ని అందిస్తుంది. మన ఆరోగ్యానికి కూడా మంచిది. అందువల్ల వేసవిలో కూలర్‌ను ఆన్ చేసే ముందు దానిని శుభ్రం చేయాలని నిర్ధారించుకోండి.

# స్థానిక వార్తలు

## సిద్దిపేట జిల్లాలో విషాదం..
## బస్సు దిగేందుకు యత్నించి వ్యక్తి మృతి



**చేర్యాల :** సిద్దిపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బస్సు దిగేందుకు యత్నించి వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఈ విషాదకర సంఘటన చేర్యాల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణానికి చెందిన సూర్న కనకయ్య(60) అనే వ్యక్తి జగదేవ్‌పూర్‌లో బంధువు ఒకరు మృతి చెందడంతో అంత్యక్రియలకు హాజరయ్యాడు. తిరిగి చేర్యాల బస్‌స్టాండ్‌లో బస్సు దిగాడు. ఈ క్రమంలో చేర్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్దకు చేరుకునేందుకు జనగామ వైపుకు వెళ్లే బస్సు ఎక్కాడు. కాగా, తాను దిగాల్సిన స్టాఫ్ దాటిపోతుందని భావించిన కనకయ్య.. ఒక్కసారిగా బస్సు నుంచి కిందకు దిగేందుకు యత్నించి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన కనకయ్యను బంధువులు సిద్దిపేట దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్య సేవలకు కోసం హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. హైదరాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో కనకయ్య మృతి చెందాడు.

## భక్తులతో కిటకిటలాడిన 'మల్లన్న' క్షేత్రం



**చేర్యాల :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రం 11వ వారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. కొమురవెల్లికి చేరుకున్న భక్తులు స్వామికి వారికి అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశ ఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు భారీగా తరలిరావడంతో మల్లన్న ఆలయ ఈవో ఏ.బాలాజీ, కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, అర్చకులు, ఒగ్గు పూజారులు, సిబ్బంది సేవలు అందించారు. కాగా, రాజన్నసిరిసిల్లా జిల్లా తంగెలపల్లికి చెందిన గడ్డం దేవయ్య(భీవండి) అన్నప్రసాద వితరణశాలకు రూ.50,116లు విరాళం అందజేశారు. అలాగే మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వెండి బిందెను విరాళంగా అందజేశారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : కొప్పుల ఈశ్వర్



**పెద్దపల్లి :** రాష్ట్రంలో సాగు నీరు లేక పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్‌ఎస్ లోక్‌సభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాలనపై అవగాహన లేక పంటలకు నీళ్లు అందించకపోవడంతో పంటలు ఎండి రైతులు అప్పుల పాలవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే రైతులను ఆదుకో వాలన్నా రు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ రఘువీర్ సింగ్, బీఆర్‌ఎస్ నాయకురాలు దాసరి ఉష, తదితరులు ఉన్నారు.

## పోలీసులపై గిరిజనుల దాడి.. పలువురికి గాయాలు



**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా చంద్రాయపాలెంలో ఉద్రిక్త చోటు చేసుకుంది. పోడు భూముల గొడవ పోలీసులపై దాడికి దారి తీసింది. వివరాల్లోకి వెళ్తే..చంద్రాయపాలెంలో పోడు భూముల విషయంలో గిరిజన వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గొడవను ఆపే ప్రయత్నం చేశారు. కోపోద్రిక్తులైన గిరిజనులు పోలీసులపై దాడికి పాల్పడ్డారు. ఈ వివాదంలో సత్తుపల్లి సీఐ కిరణ్, నలుగురు సిబ్బందికి గాయాలయ్యాయి.

# దమ్మాయిగూడలో
# అక్రమ నిర్మాణాల దందా

- మున్సిపల్ అధికారి ఉన్నా.. పలితం సున్నా..!
- అక్రమ నిర్మాణాలు జోరు పత్తాలేని మున్సిపల్ అధికారులు
- భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ.. అడ్డంగా దండుకుంటున్న కమీషనర్.
- మున్సిపల్ కార్యాలయ అవినీతిపై స్థానికులు మండిపాటు
- కంచె చేను మేసినట్లు చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అవినీతికి పాల్పడుతున్న వైనం






**వాస్తవ నేస్తం,కీసర:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు దమ్మాయిగూడ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులోని మారుతీ నగర్ లో అక్రమంగా అదనపు అంతస్తులతో నిర్మాణాలు చేస్తున్న నిద్రమత్తులో దమ్మాయిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం. దమ్మాయిగూడ మున్సిపల్ లో పేదలకు ఓ న్యాయం.. బడా నాయకులకు మరో న్యాయం..? పేదల నిర్మాణాలపై చూపే నిబద్ధత మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం పెద్దల అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలను అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం. దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణంలో మారుతి నగర్ లోని ప్లాట్ నెంబర్ 192, సర్వే నెంబర్ 389, పార్ట్, 406,407,408,409, 200 గజాల స్థలంలో స్టిల్ ప్లస్ టు నిర్మాణానికి అనుమతులు పొందినట్లు జి ప్లస్ త్రీ తో పాటు పెంట్ హౌస్ నిర్మాణం దీనిపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఇంతవరకు సమంజసం. తెలంగాణ ప్రభుత్వం నిబంధనలకు తూట్లు పొడుస్తూ మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానిక ప్రజలు, స్థానిక ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తునన్నారు.

### నోటీసులు ఇచ్చాం.. చర్యలు తీసుకుంటాం



దమ్మాయిగూడ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు పై దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా నిర్మాణాలు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడు తున్న వారికి నోటీసులు ఇచ్చాం. ఎంతటి వారైనా ఉపేక్షించి లేదు. చర్యలు తీసుకుంటాం

**- రాజ మల్లయ్య మున్సిపల్ కమిషనర్**

# రైతులకు అన్యాయం చేస్తే
# చూస్తూ ఊరుకునేది లేదు

**పెద్దపల్లిలో కొనసాగుతున్న కొప్పుల ఈశ్వర్ 36 గంటల దీక్ష**




**పెద్దపల్లి:** సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల పరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన 36 గంటల దీక్ష కొనసాగుతున్నది. రైతులకు న్యాయం చేయాలంటూ పెద్దపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో ఆయన శనివారం ఉదయం దీక్ష ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుక పుట్టా మధుకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనతో మళ్లీ పదేండ్ల కిందటి దుస్థితి వచ్చిందని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. నమ్మి ఓటు వేస్తే.. అధ్వానమైన పాలనతో అన్ని వర్గాల ప్రజలను అరిగోస పెడుతున్నదని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎవుసానికి ఎలాంటి కష్టాలుండేవో రేవంత్ సర్కార్ వచ్చినంక మళ్లీ మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సాగు బాటలో ఉండాల్సిన రైతులు నీటి కోసం, కరెంటు కోసం రోడ్లకపైకి వచ్చి ఆందోళన చేస్తున్నరని తెలిపారు. కాలువల్లో నీళ్లు రాక రైతులు కన్నీరు కారుస్తున్నా ఈ సర్కారు ఏ మాత్రం చలించడం లేదని, మొద్దు నిద్ర పోతున్నదని మండిపడ్డారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, వారిని ఆదుకునేదాకా ప్రభుత్వంపై పోరాడుతామని స్పష్టం చేశారు. నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలని, మొద్దు నిద్రపోతున్న రేవంత్ సర్కార్‌ను తట్టి లేపి రైతులకు న్యాయం జరిగేలా చూడాలనే లక్ష్యంతో రైతు నిరసన దీక్ష చేపట్టామని చెప్పారు. కేసీఆర్ సర్కారు పదేళ్లుగా రైతులు, ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నదని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ సర్కారు వచ్చిన వంద రోజుల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించిన దరిద్రం మళ్లీ వచ్చిందని మండిపడ్డారు. రైతులకు కష్టాలు, కన్నీళ్లే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు ఇప్పటి వరకు 20 లక్షల ఎకరాల పంట పొలాలు సాగునీరందక ఎండిపోయాయని ఆందోళన చెందారు. ఎండిన పంటను తగులబెట్టడం, పశువులను మేపుతూ రైతులు బోరున విలపిస్తున్నా రేవంత్ సర్కార్ కరగడం లేదని, కనీసం ఎండిపోతున్న పంటల సర్వే సైతం చేపట్టడం లేదని విమర్శించారు. ఎద్దేడ్చిన ఎవుసం.. రైతేడ్చిన రాజ్యం పూర్తికాలం నిలువదని, కాంగ్రెస్ సర్కారుకు రైతుల గోస తప్పకుండా తగులుతుందన్నారు.

# రైతులను కాదు..
# తీహార్ జైలులో ఉన్న కవితను పరామర్శించండి



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పర్యటనపై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కేసీఆర్ తీహార్ జైలులో ఉన్న కవితను పరామర్శిస్తే బాగుండేదని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన విడ్డూరంగా ఉందన్న ఆమె.. కేసీఆర్ పర్యటించిన పొలంలో వరసగా నాలుగు బోర్లు వేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ పొలానికి పక్కనే ఉన్న పొలంలోని బోరులో నీరు వస్తోందని చెప్పారు. కాళేశ్వరం కుంగి నీటిని దిగువకు విడుదల చేశారు కాబట్టే ఈ పరిస్థితి వచ్చిందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దయాకర్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. రైతులను పరామర్శిస్తూ కేసీఆర్ చేపట్టిన పర్యటన అనంతా స్క్రిప్ట్ డ్ అని కాంగ్రెస్ లీడర్ ఝాన్సీ ఆరోపించారు. అసెంబ్లీలో అడుగుపెట్టని కేసీఆర్ ఇక్కడికి రావడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులపై కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. కేసీఆర్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈదుల పర్రె తండా మీదుగా ఆయన సూర్యాపేట జిల్లాలోకి ప్రవేశించారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత మొదటిసారి కేసీఆర్ జిల్లాల పర్యటనకు బయలుదేరిన నేపథ్యంలో ఆయన బస్సును అధికారులు తనిఖీ చేశారు.

# అమ్మ..నాన్నకు
# శత కోటి వందనాలు

అమ్మే నా దైవం
అమ్మకు శతకోటి వందనాలు
అమ్మను మించిన ప్రేమ మరొకటి లేదు
అవనిలో దైవం లాంటి అమ్మ!!
అమ్మ ఒడిలోనే మన భాష
ప్రపంచనికి పరిచయం చేసేది అమ్మ
అమ్మ ను మించిన దైవం లేదు
ఆత్మ గాళ్ళు అమ్మ!!

అనురాగం ఆప్యాయత పంచే అమ్మ
అమ్మ కు గుండెల్లో గుడి కట్టాలి
అమ్మది ఆకాశమంతా ప్రేమ
సృష్టి కి అమ్మ మూలం!!

అమ్మ ఎన్ని జన్మలెత్తినా ని ఋణం తీర్చలేను
ఒతల్లి నీజోల పాటే మధురం
అవనిలో అమ్మ ప్రేమే గొప్పది!!

నాన్ననా బలం
నాన్న ను మించిన ప్రేమ మరొకటి లేదు
నాన్న నా దైవం
నడక నేర్పిన నాన్న!!


నాన్న అంటే ఆకాశమంత ప్రేమ
నాన్న నాకు కొండంత అండా
ఆత్మగాళ్ళు నాన్న
అనురాగం ఆప్యాయత పంచే నాన్న!!

కన్నవారికి మెతుకు
కన్న బిడ్డకు బతుకు
నిచ్చుటకై నాన్న పరుగు!!

కనిపించే దైవం అమ్మానాన్న
మన సంతోషమే నాన్న సంతోషం
నాన్న ప్రేమ అజరామరం
నాన్న త్యాగమూర్తి.!!



**రచన :-**
**దేవులపల్లి రమేశ్**
**సిద్దిపేట, నంగునూర్**
**9963701294**




# ప్రియుడితో తొలిసారి విహారయాత్రకు వెళ్లిన బ్యూటీ

వరలక్ష్మీ శరత్‌కుమార్.. లేడీ విలన్, సహాయ నటిగా వైవిధ్యభరితమైన పాత్రలు చేస్తూ సినీప్రియుల్ని మెప్పిస్తోంది. రీసెంట్‌గా హనుమాన్, కోట బొమ్మాళి పీఎస్ చిత్రాలతో మెప్పించింది. శరత్‌కుమార్ వారసురాలిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె సరైన పాత్రలు ఎంచుకుంటూ రాణిస్తుంది. త్వరలో ఆమె పెళ్లి పీటలెక్కబోతుందనే విషయం తెలిసిందే. ప్రముఖ గ్యాలరిస్ట్ నికోలయ్ సచ్‌దేవ్‌తో వరలక్ష్మీ శరత్‌కుమార్ నిశ్చితార్థం కొద్దిరోజుల క్రితం జరిగింది. ముంబయి వేదికగా జరిగిన ఈ వేడుకలో కుటుంబసభ్యులు, అతి కొద్ది మంది స్నేహితులు మాత్రమే పాల్గొన్నారు. నిశ్చితార్థం జరిగిన తర్వాత తొలిసారి కాబోయే భర్తతో సరదాగా విదేశాలకు విహారయాత్రకు వెళ్లింది. ఇద్దరూ జంటగా థాయ్‌లాండ్ వెళ్లి అక్కడ సేద తీరుతున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలను వరలక్ష్మీ శరత్‌కుమార్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ?ప్రస్తుతం అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. నికోలయ్ సచ్‌దేవ్ ముంబయికి చెందిన వ్యాపారవేత్త. ఆర్ట్ గ్యాలరీలను నిర్వహిస్తుంటారు. ఆన్‌లైన్ వేదికగానూ వివిధ రకాల పెయింటింగ్‌లు, కళాకృతులను విక్రయిస్తుంటారు. నికోలయ్, వరలక్ష్మీలకు 14ఏళ్లుగా పరిచయం ఉంది. ప్రస్తుతం ఇద్దరూ తమ వృత్తిగత జీవితాల్లో బిజీగా ఉన్నారు. దంతో వచ్చే ఏడాది వీరి వివాహం జరిగే అవకాశం ఉందని కొందరు చెబుతున్నారు.



# పెరిగిన 'ఫ్యామిలీ స్టార్' బడ్జెట్..

గీతగోవిందం' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ్ దేవరకొండ, పరశురాం కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న రెండో చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రాన్ని దిల్ రాజు నిర్మించాడు. మే 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేది దగ్గరపడడంతో ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచారు మేకర్స్. ఒకపక్క దిల్ రాజు, మరోపక్క విజయ్..ఇద్దరు సినిమా ప్రచారంలో బీజీ అయ్యారు. విజయ్‌కి ఈ సినిమా విజయం చాలా అవసరం. అందుకే ప్రమోషన్స్ విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్నాడు. తన తోటి హీరోలా సహాయం కూడా తీసుకుంటున్నాడు. ఏప్రిల్ 2న ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఈ ఈవెంట్‌కి మెగాస్టార్ చిరంజీవి చీఫ్ గెస్ట్‌గా రాబోతున్నట్లు సమాచారం. అలాగే మీడియా ఫ్యామిలీస్‌తో కలిసి ఓ ఈవెంట్ కూడా నిర్వహించబోతున్నారు. ఇలా విభిన్నమైన పద్ధతుల్లో ప్రచారం నిర్వహించి, సినిమాను జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమా కోసం విజయ్ చేస్తున్న ప్రచారం చూస్తుంటే.. భారీగానే రెమ్యునరేషన్ పుచ్చుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడిదే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ దేవరకొండ కెరీర్‌లో భారీ విజయం సాధించిన చిత్రాల్లో గీతగోవిందం మొదటి స్థానంలో ఉంటుంది. ఈ మూవీ తర్వాతనే అటు పరశురాం, ఇటు విజయ్ కెరీర్ ఊపందుకుంది. మళ్లీ చాలా కాలం తర్వాత వీరిద్దరి కలిసి చేస్తున్న సినిమా కావడంతో 'ఫ్యామిలీ స్టార్'పై మొదటి నుంచి భారీ అంచనాలే ఉన్నాయి. అందుకు తగ్గట్టే నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. ఓవరాల్‌గా ఈ సినిమాకు రూ. 50 కోట్ల బడ్జెట్ అయిందని టాలీవుడ్‌లో టాక్ నడుస్తుంది. వర్కింగ్ డేస్ ఎక్కువ అవ్వడం వల్ల బడ్జెట్ పెరిగిందట. ఈ సినిమాకుగాను విజయ్ దేవరకొండ భారీగానే పారితోషికాన్ని పుచ్చుకున్నాడట. మొత్తంగా రూ. 15 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇది గత చిత్రం ఖుషీ కంటే ఎక్కువ. ఖుషీ చిత్రానికి విజయ్ రూ.12 కోట్లు తీసుకున్నాడు. అయితే ఆ చిత్రం ఓ మోస్తరు విజయం మాత్రమే అందుకుంది. అంతకు ముందు వచ్చిన లైగర్ భారీ డిజాస్టర్ అయింది. అయినా కూడా విజయ్ మార్కెట్ పడిపోలేదు. అందుకే రూ. 15 కోట్ల రెమ్యునరేషన్ ఇచ్చేందుకు వెనుకాడలేదట దిల్ రాజు. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మధ్యకాలంలో సోలోగా రిలీజ్ అవుతున్న ఏకైక పెద్ద సినిమా ఇదే అని చెప్పొచ్చు. తొలుత తెలుగు, తమిళ్‌లో రిలీజ్ చేస్తున్నారు. రెండు వారాల తర్వాత హిందీలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఈ చిత్రం ప్రిరిలీజ్ బిజినెస్ కూడా భారీగానే అయింది. అన్ని ఏరియాల్లో కలిసి రూ. 45 కోట్ల మేర బిజినెస్ చేసిందట. గీతగోవిందం రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన కారణంగానే విజయ్ ఫ్లాప్స్‌లో ఉన్నా.. భారీ స్థాయిలో ప్రీరిలీజ్ బిజినెస్ అయింది.



# తెలంగాణ యాసలో జెమ్ అనిపించుకున్న సాయి పల్లవి..

'బలిసిందారా.. బొక్కలిరగ్గొడ్తా నకరాలా..!' అని తన తొలి తెలుగు సినిమాలోనే కుర్రకారు గుండెల్లో రౌడీపిల్లగా నిలిచిపోయింది సాయిపల్లవి. 'ఫిదా'లో అచ్చ తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన మాస్ డైలాగులు సూపర్ హిట్ అయ్యాయి. ఆ సినిమాలో భానుమతి పాత్ర కోసం ఈ భామ పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎడ్లబండి తోలడం, బురద పొలంలో ట్రాక్టర్ నడపడం అలవోకగా చేయడం ద్వారా ఔను, భాను ఖతర్నాక్ పిల్ల.. ఒక్కటే పీస్ అనిపించుకుంది! తమిళనాడులో పుట్టినప్పటికీ తెలుగమ్మాయి కన్నా స్పష్టంగా మన భాష మాట్లాడుతుంది. మొదటి చిత్రంలో పక్కా తెలంగాణ పల్లెటూరి పిల్లగా మెప్పించిన ఈ తమిళ సోయగం.. ఈసారి ఉత్తరాంధ్ర యాసలో డైలాగ్స్ చెప్పేందుకు సిద్ధమవుతున్నది. నాగచైతన్య సరసన 'తండేల్' చిత్రంలో నటిస్తున్న ఆమె ఆ పాత్ర కోసం సిక్కోలు యాసలో శిక్షణ తీసుకుంటున్నదట. ఆమెకు శిక్షణ ఇచ్చేందుకు చిత్ర దర్శకుడు చందు మొండేటి ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర మాండలిక నిపుణుడిని నియమించాడని టాక్. తెలంగాణ యాసలో జెమ్ అనిపించుకున్న సాయి పల్లవి ఇప్పుడు ఉత్తరాంధ్ర స్లాంగ్‌లో ఎలా మెప్పిస్తుందో చూడాలి!

# రష్మిక మందన్నా అభిమానులకు గుడ్ న్యూస్!

కన్నడ సోయగం రష్మిక మందన్నా ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఈ నేషనల్ క్రష్ రీసెంట్‌గా యానిమల్ సినిమాతో సూపర్ సక్సెస్ అందుకుంది. ఈ భామ ఖాతాలో భారీ ప్రాజెక్టులే ఉన్నాయి. వీటిలో ఒకటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్. పుష్ప ది రూల్ షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు రష్మిక టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ది గర్ల్‌ఫ్రెండ్ ల ఈ చిత్రానికి యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయిందని.. 20 రోజులపాటు సాగనున్న ఈ ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్‌లో రష్మిక మందన్నాతోపాటు పలువురు పాపులర్ యాక్టర్లు జాయిన్ అయ్యారని మూడు నెలల క్రితం ఓ అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చింది. ఈ సినిమా అప్‌డేట్ గురించి ఓ అభిమాని రాహుల్ రవీంద్రన్‌కు రిక్వెస్ట్ పెట్టాడు. దీనిపై డైరెక్టర్ రియాక్ట్ అవుతూ..ది గర్ల్ ఫ్రెండ్ టీజర్‌ను రష్మిక బర్త్ డే అయిన ఏప్రిల్ 5న లాంఛ్ చేయబోతున్నట్టు క్లారిటీ ఇచ్చాడు. ఈ క్రేజీ వార్తతో ఇక త్వరలోనే తమ ఫేవరెట్ హీరోయిన్, నేషనల్ క్రష్ ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ రాబోతుందని ఆనందంలో ఫుల్ ఖుషీ అవుతున్నారు అభిమానులు. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మిస్తుండగా.. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కూడా కీ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ మూవీకి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vnteluguadaily@gmail.com, vaasthavanestham.com